వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 22, అక్టోబర్ 2023
16 పేజీలు

## 27న మానుకోటకు సిఎం కేసిఆర్

**-ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్**



*మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త*

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎన్నికల సందర్భంగా ఈ నెల 27న మహబూబాబాద్‌కు సిఎం కేసిఆర్ రానున్నట్లు రాష్ట్ర స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ తెలిపారు. శనివారం సిఎం కేసిఆర్ బహిరంగసభ ఏర్పాట్లను ఎమ్మెల్యే బానోత్...

16లో..

## లంబాడీలు బిఆర్ఎస్ పార్టీకి అండగా..

# నిలబడాలి

- బంజరుల సంక్షేమానికి కేసిఆర్ ఎంతగానో చేశారు
- సీతక్క రెండుసార్లు గెలిచి ఏం అభివృద్ధి చేసింది ?
- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకోవాలి
- స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- మహబూబాబాద్ లోక్ సభ సభ్యురాలు మాలోతు కవిత



16వ పేజిలో...

*ములుగు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

లంబాడీలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలబడాలని, బంజరుల సంక్షేమానికి కేసిఆర్ ఎంతగానో చేశారని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో శనివారం జరిగిన లంబాడీల ఆత్మీయ సమ్మేళనం సభలో ఆమె మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవితతో కలిసి ప్రసగించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల ముందు తెలంగాణ రాష్ట్రం ఏవిధంగా ఉందో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధి మనకు కళ్ల ముందు కనిపిస్తుందని తెలిపారు. గిరిజనులందరికీ 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అన్ని ప్రవేశ పరీక్షలతో పాటుగా ఉద్యోగాలలో సైతం 10 శాతం రిజర్వేషన్ కలి ్పంచి ఉద్యోగాలు ఇచ్చారని ఆమె అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఆదరించే ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సత్యవతి పిలుపునిచ్చారు. మన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని, తండాలలో గతంలో కరెంటు, సాగునీరు

2లో..

- ఎన్నికలపై ముందుగానే హెచ్చరించిన మావోలు
- అప్రమత్తంగా ఉండాలని రాజకీయ నాయకులకు పోలీసుల హెచ్చరిక

## ఛత్తీస్‌ఘడ్‌లో మావోల....



వివరాలు 2లో..

# ఘాతుకం

- బీజేపీ నేతను కాల్చి హతమార్చిన దుర్ఘటన



*మేడారం ప్రభాతవార్త :*

ఛత్తీస్ ఘడ్‌లో మావోలు ఘాతు కానికి పాల్పడిన సంఘ టన జరిగింది. ప్రస్తుతం జరిగే ఎన్నికలను బహిష్క రించాలని ముందు గానే హెచ్చ రించారు. ఈ విషయం అందరికి తెలిసి నప్పటికి బూటకపు వాగ్దా నాలను నమ్మవద్దని ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను తరిమికొట్టాలని హెచ్చరించారు. మావో యిస్టులు హెచ్చరించిన 15 రోజులు దాటకముందే పొరుగున గల ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో విద్యుతారం అనే బీజేపీ నాయకుడిని కాల్చి చంపి

## ఉద్యోగులకు అండగా...

# పనిచేశా

- రిటైర్డ్ ఉద్యోగుల బాధలు తెలుసు
- ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంది
- గుండెల్లో పెట్టుకుంటా : ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం : వినయ్‌భాస్కర్



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కాజీపేటలోని రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు రిటైర్డ్ అయినప్పటికి రైల్వేను అభివృద్ధి చేయడంలో వారి యొక్క పాత్ర ఎంతో ఉందన్నారు. ఇప్పటికి కార్మికులు పక్షపాతి ఉద్యోగ పక్షపాతి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా వచ్చానన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల యొక్క తీపి గుర్తులు చేదు అనుభవాలు తెలుసు అన్నారు. కరోనా కష్టకాలంలో చాలా బాధాకరమైనటువంటి సందర్భాలు వచ్చాయని ఉన్నాయని, కరోనా పరిస్థితిల్లో శానిటేషన్ వర్క్ చేస్తున్న టువంటి వారి పరిస్థితిని చూసి చలించిపోయానన్నారు. కార్పొరేటర్లు,

## అక్రమ మద్యం, నగదు పంపిణీ అరికట్టేందుకు

# చర్యలు

**సమీక్షలో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా**



*ప్రభాతవార్త భూపాలపల్లి, ప్రతినిది*

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమ మద్యం, నగదు పంపిణీ అరికట్టేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలు, ఎన్నికలలో అక్రమ మద్యం, డబ్బు పంపిణీ అరి కట్టడానికి తీసుకోవాల్సి న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా ప్రతి..

2లో..

# అక్రమ మద్యం, నగదు పంపిణీ అరికట్టేందుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి :

ఒక్కరికి సమాన అవకాశం కల్పిస్తూ నిర్వహించేందుకు అధికారులు విధులను నిష్పక్షపాతంగా నిర్వహించా లన్నారు. ఎన్నికల ప్రవర్తన నియ మావళి కట్టుదిట్టంగా అమలు కావాలని, ఉల్లంఘ నలపై వచ్చే పిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ విజల్ యాప్ నుంచి వచ్చే పిర్యాదుల నిర్దేశిత సమయంలో పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభ పెట్టే అవకాశాలు ఉన్నందున దీనిని నివారించేందుకు అక్రమ డబ్బు తరలింపుపై గట్టి నిఘా పెంచాలని, మన జిల్లా బార్డర్ నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని



సూచించారు. ఎక్కడైనా నిభందనలకు మించి డబ్బు నిలువ, రవాణా జరిగినట్లయితే వాటి ఆధారాలు చూపితే ఎన్నికల గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలించి నగదు, బంగారం విడుదల చేయటం జరుగుతుందని తెలియజేశారు. అక్రమ గుడంబా తయారీని నియంత్రించాలని, జిల్లా సరిహద్దుల ద్వారా అక్రమంగా గుడుంబా సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం గట్టి నిఘా పెట్టాలని ఆదేశించారు. బెల్టు షాపుల నిర్వా హకులపై కఠి నంగా వ్యవ హరించాలని, ప్రభుత్వ అనుమతి పొందిన మద్యం దుకాణాల ద్వారా మద్యం విక్ర యాలు జరగాలని అన్నారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా వివిధ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు వినియోగించే వీడియో, ఆడియోల ప్రదర్శనకు ముందస్తుగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకోవాలని, ఎవరిపై వ్యక్తిగత దూషణలు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ వీడియోలు చేయడానికి వీలులేదని, కులమత ప్రాంత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వీడియో, ఆడియోలు చేయడానికి ఎటువంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఎస్పీ కిరణ్ ఖర్గా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ రమాదేవి, జడ్పీ సీఈఓ విజయలక్ష్మిపాల్గొన్నారు.

# త్యాగానికి, సేవకు ప్రతీక పోలీసులు

*మహబూబాబాద్, అక్టోబర్21, ప్రభాతవార్త*

త్యాగానికి, సేవకు ప్రతీకగా పోలీస్‌శాఖ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 1959అక్టోబర్21 నాడు భారత భద్రతా దళాలపై చైనీయులు చేసిన దాడిలో అమరత్వం పొందిన దళాలకు స్మారకంగా నేడు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో పోలీస్‌శాఖలో పనిచేస్తూ ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరులకు ఘన నివాళులు అర్పించడంతో పాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. మారుతున్న సమాజంలో భాగంగా టెక్నాలజిలో వచ్చిన మార్పుల దృష్ట్యా పోలీస్‌శాఖ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని అన్నారు. మారుతున్న పరిస్థితులకు తెలంగాణ పోలీస్ నవీకరించుకుంటూ దేశంలోనే అత్యున్నత పోలీస్‌లుగా మన్ననలు పొందుతున్నారని అన్నారు. జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగు తుంద న్నారు. 1959అక్టోబర్21న డిఎస్పి కరమ్‌సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తి స్తూండగా చైనా బలగాలు సియాచెన్‌ను ఆక్ర మించేందుకు ప్రయత్నిస్తుండడంతో సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు హాట్‌స్ప్రింగ్ ప్రాంతంలో దీటుగా ఎదు ర్కొని పోరాడిందని ఆ పోరాటంలో పదిమంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారని భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్‌స్ప్రింగ్ పవిత్ర స్థలాన్ని ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ యేడాది దేశవ్యాప్తంగా



189మంది పోలీసులు విధి నిర్వహణలో అమరలైయ్యారని తమ జీవితాలను త్యాగం చేసి దేశ ఐక్యతను, శాంతిభద్రతలను రక్షించారని కొనియాడారు. వారి అమూల్యమైన త్యాగాలను మరచిపోరాదని వారి త్యాగాల వల్ల జాతి గర్వం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అనంతరం పోలీస్‌లు విధులలో ప్రాణాలు అర్పించిన వారి పేర్లను చదివి స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి చెన్నయ్య, మహబూ బాబాద్, తొర్రూరు డిఎస్పిలు టి.సత్య నారాయణ, జి.వెంకటేశ్వరబాబు, సిఐలు, ఎస్సైలు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా పనిచేశా

మొదటి పేజీ తరువాయి :

ప్రజాప్రతినిధులు అందరిక సహకారంతో రెండు నెలలకు పరిపడా నిత్యవసర వస్తువులను 46 వేల కుటుంబాలకు ఇచ్చామన్నారు. నిస్సాహాయ స్థితిలో ఉన్నటు వంటి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా నాకు చేతనైనంత సహాయ సహకారాలు అందించా నన్నారు. కరోనా సమయంలో అనేక ఫోన్ కాల్స్ వచ్చాయని, అందులో 82 ఏళ్ల సిరాజుద్దీన్ అనే వ్యక్తి ఫోన్ చేశారని అన్నారు. ఫోన్ చేసి మెడిసిన్ ఇప్పియ్యమని ఆవేదనతో అడిగారని తెలిపారు. పద్దున ఫోన్ ఎత్తకుంటే మధ్యాహ్నం చేయ్, మధ్యాహ్నం ఎత్తకపోతే సాయంత్రం చేయ్, సాయంత్రం కూడా ఫోన్ ఎత్తకపోయినట్లయినే నేను చనిపోయినాను అని అనుకోమని చెప్పుగా నేను చాలా బాధపడినటువంటి సందర్భాన్ని గుర్తు చేశారు. నాకొడుకు దుబాయిలో ఉంటాడు. నేను చనిపోయాను అని అతనికి సమాచారం అందిచమని ఫెన్ నెంబర్ కూడా ఇచ్చారని అన్నారు. చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు ఒంటరిగా గడుపుతున్నారని వారికి అందరు కలవడానికి గాను రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికి బిల్డింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. బిల్డింగుతో పాటు ఇన్నోవేషన్, ఫర్నిచర్ కోసం నాకు వచ్చే



వేతనం నుండి ఇవ్వడం జరిగిందన్నారు. మానవీయ కోణంలో అందరు కూడా ఒక దగ్గర కలిస్తే వారి యొక్క బాధలను పంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ ఫెడరేషన్ అద్యక్షులు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి శంకర్రావు, పెద్దలు శాస్త్రీ, వెంకటయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారికి భోనాలెత్తిన భక్తులు

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

స్థానిక రామాలయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మంగళ గౌరి అలంకరణలో భక్తులక దర్శన మిచ్చారు. ఈసందర్భంగా భక్తులు సామూహికంగా డప్పు చప్పులతో, శివ శక్తులు, పోత రాజుల విన్యాసాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో తమ కోర్కెలు నెరవేరాలని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్‌గౌడ్, అలువాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ఛత్తీస్‌ఘఢ్‌లో మావోల ఘాతుకం

మొదటి పేజీ తరువాయి :



పంజా విసిరారు. ఈ సంఘటన తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో కలకలం రేపింది. సంఘటన దావనంలా వ్యాపించింది. రాజకీయ పార్టీల నాయకుల్లో కలవరం మొదలైంది. ఎక్కడి వారు అక్కడే అప్రమత్తం అయ్యి గ్రామాన్ని వదిలి పట్టణాలకు వెళ్తున్నారు. జెమిలి ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గెలుపు, ఓటములను సవాళ్ళుగా తీసుకుని బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా జిల్లాలోని అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా మారుమూల గ్రామాల నుండి నాయకులను కార్యకర్తలను పిలిపించుకుని మీటింగ్‌లు పెడుతున్నారు. మావోయిస్టుల హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ సమావేశాలు నిర్వహించడం విస్తృతంగా జరుగుతుంది. మావోయిస్టుల హెచ్చరికలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను వదిలి పెట్టే ప్రసక్తే లేదని టార్గెట్ చేశారు. అయినప్పటికి రాజకీయ నాయకులు హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఛత్తీస్‌ఘఢ్‌లోని బిజేపీ పార్టీకు చెందిన విద్యుతారం అనే నాయకుడిని కాల్చి చంపడం రాష్టవ్యాప్తంగా సంచలనం రేపింది. అంతేకాకుండా ఈ సంఘటన దావనంల వ్యాపించడంతో రాజకీయ పార్టీల్లో కలవరం మొదలైంది. గ్రామాల్ని వదిలి పట్టణాలకు వెళ్ళాల్సిందిగా పోలీసులు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 2007-2008 విద్యా సంవసత్సంలో విద్యనభ్యసించిన విద్యార్థినీ, విద్యార్థులు శనివారం స్థానిక హైవేట్రీట్ పంక్షన్ హాలు నందు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యనేర్పిన గురువులు, ప్రధానోపాధ్యాయులు పర్వతాల లాలయ్య, భాషా పండితులు గురు బ్రహ్మ అవార్డు గ్రహీత రాజేంద్ర ప్రసాద్, మల్లేష్, తదితరులను విద్యార్థినీ, విద్యార్థులు పూల మాలలతో, శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. అనంతరరం పూర్వ విద్యార్థులు వారి వారి జీవిత స్థితి గతులను, వారు స్థిరపడిన వివాలను వేధికపై వివరించారు ఎన్నో ఏళ్ల తరువాత బాల్య మిత్రులంతా ఒకే వేధికపై కలవడంతో తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆత్మీయ పలకరింపులతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లాలయ్య మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులను తమ పిల్లలుగా భావించి విద్యా బుద్దులు నేర్పామని, మా విద్యార్థులు స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్తుంటే చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు మృధుల, స్వరూప, మౌనిక, కవిత, శ్రీలత, మానస, లావణ్య, సంధీప్, నాగార్జున్, పూర్ణ చందర్, నవీన్ కుమాన్, వినయ్ కమార్, హరీష్, రంజిత్; నాగరాజు, బాలకృష్ణ, కుమారస్వామి, భార్గవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అసురులు బాసిన అమరవీరుల స్మరిస్తూ ర్యాలీ

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*




అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థాణిక సీఐ రాజు ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం క్రాస్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు కొవ్వొతుల ర్యాలీ నిర్వ హించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమరులను స్మరిస్తూ రెండి నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సీఐ రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసురులు బాసిన అమరవీరుల స్మరిస్తూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఏటూనాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు, చైతన్య యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, సీఆర్‌పిఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# తప్పిన పెనుముప్పు

**-ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఇసుక లారీ**

**-భయాందోళనకు గురైన బస్సులోని ప్రయాణికులు**





**మేడారం ప్రభాతవార్త :** హైవేపై ప్రయాణికులు ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సును ఇసుక లారీ ఢీ కొన్న దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రయాణికుల కథనం ప్రకారం ఏటూరునాగారం వైపు నుండి ప్రయాణికులతో హన్మకొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు తాడ్వాయిలోని బస్టాండ్లో ఆగింది. ప్రయాణికులు ఎక్కుతుండగా ఏటూరునాగారం వైపు నుండి హన్మకొండకు ఇసుక లోడ్‌తో వేగంగా లారీలు వెళ్తున్నాయి. ఇందులో ఒకటి అదుపు తప్పి ఆగి ఉన్న బస్సును ఢీ కొట్టింది. కుడివైపున డ్రైవర్ వద్ద గల అద్దాలు పగిలాయి.బస్సు అంతా ఊగడంతో అందులోని ప్రయాణికులు భయపడి కేకలు వేశారు. బస్టాండ్లో గల పలు గ్రామాల ప్రయాణికులు బస్సువ ద్దకు వచ్చారు. బస్సును ఢీ కొట్టిన సంఘటనపై మిగతా ఇసుక లారీలు వేగంగా పోతున్నాయి. ఈ విషయం తాడ్వాయి పోలీసులకు తెలవగా ఎస్సై ఓంకార్ దుర్ఘటన జరిగిన బస్టాండ్‌కు వచ్చారు. బస్సు ఇసుక లారీల డ్రైవర్‌ను స్టేషన్‌కు పిలిపించారు. ఢీ కొట్టిన ఇసుక లారీలను నిలిపి వేసి మిగతా లారీలను అదుపు చేసి ఆ తరువాత వదిలివేశారు. ఇసుక లారీలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి. ప్రతి రోజు ఏదో ఒక గ్రామంలో ఇసుక లారీలు ఢీ కొట్టిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కానీ అధికారులు మాత్రం ఇసుక లారీలను అదుపు చేసిన దాఖలాలు లేవని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక



**దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బందపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి పెద్ది సమక్షంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదలను ఆదుకుంటున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, రవి, కట్టయ్య, శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు



**ఖానాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త** ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కెల్లపెల్లి రవీందర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు అద్భుతమైన గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలతో మోస పోకుండా దొంతి మాధవరెడ్డిని గెలిపించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**- వరంగల్ పోలీస్ కమీషనర్**

**అంబర్ కిషోర్**




**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూనే వారి స్ఫూర్తిగా విధుల్లో రాణిస్తూ ప్రజలకు సేవలందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ శనివారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీసన అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా గత ఏడాది నుంచి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వాహణలో మరణించిన 189 మందిపోలీస్ అమరవీరుల పేర్లను క్రైమ్స్ డీసీపీ దాసరి మురళీధర్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమీషనర్‌తో పాటు వరంగల్ జిల్లా న్యాయమూర్తి రమాదేవి, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తాపట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్, డీసీపలు మురళీధర్, రవీందర్‌తో పాటు, అదనపు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు ఆర్ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు వుంచి నివాళ్లర్పించారు.

## నేరాలు-దారుణాలు

### పోచమ్మ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త** పట్టణంలోని పదో వార్డులో గల పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత అమ్మవారు శ్రీలక్ష్మి అవతారంలో శనివారం పూజలు నిర్వహించారు. నర్సంపేట పట్టణం, వార్డులోని ప్రజలందరు సుఃఖ సంతోషాలతో పాటు అష్ట ఐశ్వర్యాలతో పాడి పంటలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వార్డు మహిళల బృందం వేదపండితులు నిశాంత్‌శర్మచే పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలమెల్ల శ్యామ్‌సుందర్, రాధిక దంపతులు మదెనపల్లి ఉపేందర్, అనిత, దంపతులు నాగిశెట్టి ప్రవీణ్, ప్రణీత, దంపతులు రావుల స్వరూప, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, అదరిసండె రమాదేవి, బోళ్ల సుమ, దుసరి సంపూర్ణ, వేముల సునిత, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిక



**నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త** మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బానోతు రవి, బానోతు హనుమ, బానోతు బిక్య, బానోతు బిక్షం, తేజావత్ బహుసింగ్, సునావత్ దస్రు, బరిగెల సుధాకర్, బానోతు సార్క, బానోతు రక్కు, బానోతు షికి, భూక్య యాకూబ్, బానోతు రాంబాబు, బానోతు రవీందర్, బోడ రాజు, గుగులోతు నవీన్, గుగులోతు ప్రవీణ్, మూడు దినేష్, ఇస్లావత్ నరేష్, సునావత్ నవీన్, మూడు శ్రీను, గుగులోతు జంపన్న, ఇస్లావత్ సుమన్, మూల అశోక్‌రెడ్డి, బానోతు హరితేజ, భూక్య నితిన్, బానోతు రమేష్ వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

### శ్రీలలిత త్రిపుర సుందరి అలంకరణలో దుర్గామాతకు పూజలు



**దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త** మండల కేంద్రంలో దుర్గామాత ప్రతిష్టాపన సందర్భంగా శనివారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. శ్రీలలిత త్రిపురసుందరి అవతారంలో దుర్గామాత దర్శనమిచ్చారు. భక్తులు పూజలు చేసి దేవున్ని వేడుకున్నారు. శ్రీలలిత త్రిపుర సుందరికి భక్తులు, హోమములు మంగళహారతులతో పూజలు చేసి దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి కడివెంటి శివశిర్మ, అశ్విత్, రేవంత్, విశాల్, అజయ్, విశ్వతేజ, వికాస్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం భారీ ర్యాలీ

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్, అక్టోబర్ 21 :

దయన్న గెలుపే లక్ష్యంగా హైదరాబాద్‌లో స్థిరపడ్డ పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 200 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించంఆరు. శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 200 కార్లతో భారీ ర్యాలీ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకరావుకు మద్దతుగా నియోజకవర్గ వ్యాప్తంగ భారీ ర్యాలీ నిర్వహించి రాయపర్తి మండలానికి చేరుకోగా ఆర్అండ్‌అర్ కాలనీ వద్ద ర్యాలీని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు మండ పార్టీ ఇంచార్జి



గుడిపూడి గోపాల్‌రావులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, చెదుపాక కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సారంగం, సోమన్న, నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల సెగ్మెంట్ టికెట్ల ఖరారుపై తర్జనభర్జన!

**అయోమయంలో ఆశావాహులు!**

**ఒకవైపు అసంతృప్తి సెగలు**

పరకాల- ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గంలో ప్రధాన పార్టీలో రెండు పార్టీలు ఇప్పటి వరకు తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో కార్యకర్తలు, నాయకుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆయా పార్టీల నుంచి సిగ్మెట్‌లో పోటి చేయడానికి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. తమ నాయకుడికి టికెట్ వస్తుందని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సుకతతో ఉన్నారు. ఈ మేరకు తమ నాయకుల కోసం ప్రచార రతాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో తిరుగుతున్నారు. ముందస్తుగా




కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం విశేషం. అనంతరం తెలంగాణ టిడిపి కూడా పరకాల నియోజకవర్గంలో ప్రచారానికి తెరలేపింది. బిఫాం రాగానే బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథాన్ని రంగంలోకి దింపింది. ప్రధానంగా పరకాల సెగ్మెంట్‌లో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ప్రచారం కొనసాగుతోంది. అయితే విచిత్రం ఏమిటంటే బీఆర్ఎస్ అభ్యర్థిగా సెట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఖరారయ్యారు. ఆయనకు బీఫామ్ కూడా రావడం గమనార్హం. ఇప్పటికే బిజెపి పార్టీ పరకాల సెగెనంట్‌లో అభ్యర్థిని ప్రకటించలేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా తమ పార్టీ అభ్యర్థి పేరును డైలమాలో పేడేసింది. ఖరారైన బిఆర్ఎస్ అభ్యర్థి ప్రధాన కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, నిమగ్నమయ్యారు. అయితే బిజెపి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముందస్తు నాయకులు ప్రచార రథాలను దించి గ్రామాలలో విస్తృతంగా పర్యటించడం విశేషం. ఇప్పటికి పరకాల సెగ్మెంట్ రాజకీయంలో రసవత్తరం కనిపించడం లేదని ప్రజలు అనుకోవడం ఇక్కడ ప్రధానాంశం.

# మత్స్యకారుల సమస్యలపై ఐక్య పోరాటం

- టీఎంకెఎంకేఎస్‌పి

పరకాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలంటే పోరాటానికి అందరూ ఐక్యం కావాలని టీఎంకేఎంకేఎస్‌పి సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొజ్జం స్వామి, మారే కుమార్‌లు పిలుపునిచ్చారు శనివారం ఆ సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60లక్షల కుటుంబాలు ఉన్నాయని అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఆర్థికంగా రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నామని సంఘాలు బలోపేతంగా తయారు చేసుకోవాలని అందరూ కలిసికట్టుగా



ఉంటూ సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. చెరువుల పైన వేరే కులస్తులు దాడులు జరిపినప్పుడు అందరు కలిసి పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల బిక్షపతి, కుక్కల అశోక్, విర్ల మంజుల, కుక్కల సరోజన, గొల్కొండ హిమబిందు, బిజ్జం శ్యామల పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నవరాత్రి వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

సార్వజనిక్ దుర్గామాత ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలతో దుర్గామాత పూజలను అంగరంగ వైభవంగా తలమడుగు మండల కేంద్రంలో ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షతన కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగానే శనివారం ఉదయం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపడుతూ సాయంత్రం దుర్గామాత భక్తులంతా తలమడుగు గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర నుంచి కొత్తూరు గ్రామంలో గల దుర్గామాత ఆలయం వరకు పాదయాత్ర చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాతను నిలబెడుతున్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న మాజీ ఎంపీ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండలంలోని దొంగర్‌గావ్ గ్రామ పంచాయతీ పరిధిలోని భీంజితండా గ్రామంలో కొలువైన దుర్గాదేవిని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ దర్శించుకున్నారు. ఆయనను గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. దుర్గాదేవిని ఆరాదించడం ద్వారా అష్టఐశ్వర్యాలు సకల సౌభాగ్యాలు కలుగుతాయని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు తనపై ఎప్పుడు ఉండాలని వేడుకున్నాని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆరెల్లి రాజలింగు, ఉపాధ్యక్షులు రాథోడ్ భీమ్‌రావు, దిలీప్ మోరే రాజ్‌వర్ధన్, హచ్చు నాయక్, జాదవ్, ధనరాజ్, చౌవన్ లాలు పాల్గొన్నారు.

## పులిమడుగులో బీఆర్ఎస్ ముమ్మరంగా ప్రచారం




ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని పులిమడుగు గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కందుకూరి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేనని విజయం సాధిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ నారాయణ, ముకుంద్‌రావు, సోషల్ మీడియా నాయకులు బాబా శ్యామ్‌టైగర్, గ్రామ సర్పంచ్ సరిత, శ్రీనివాస్, ప్రదీప్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన సంజీవ్‌కుమార్



గుడిహత్నూర్, ప్రభాతవార్త:

గుడిహత్నూర్ పీఏసీఎస్ చైర్మన్ ముండే సంజీవ్‌కుమార్ శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న, ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ సమక్షంలో బీజేపీని వదిలి బీఆర్ఎస్‌లో చేరారు. జోగురామన్న గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సంజీవ్ కుమార్ చేరికతో మండలంలో పార్టీ మరింత బలపడుతుందని అనిల్ జాదవ్ అన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని ఖుర్షిద్‌నగర్‌లో బూత్ నెంబర్ 15,16,17లో కమిటీలు వేసి వారిని ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా అమలు చేసే తీరుతుందని, ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, టౌన్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్, నాయిని సుదర్శన్, మునీర్‌బాయ్, నాందేవ్‌బాయ్ పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

# పకడ్బందిగా ర్యాండమైజేషన్

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం ఎనుమాముల మార్కెట్‌లో అసెంబ్లీ ఎన్నిలకు సంబంధించి కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాలను శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ అదనపు కలెక్టర్ మహేందర్‌జీ పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బంధీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు ప్రక్రియ నిర్వహించారు. ర్యాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించాగా పోలీస్ బందోబస్తు నడుమ ప్రత్యేక వామనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్



రూమ్‌లలో భద్రపర్చారు. ఎలాంటి లోటు పాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈసీ సూచనలకు అనుగుణంగా ప్రణాళిక బద్దంగా ఈవీఎంలను తరలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ శ్రద్ద శుక్ల,ఆర్డీవో రమేష్, శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతనిధులు, ఈవీ శ్రీనివాస్, హరీష్, రామ్‌ప్రసాద్, శ్యామ్, రజనీకాంత్, ఫజా ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



రాయపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త
మండలంలోని బంధన్‌నపల్లి గ్రామానికి చెందిన 100 మంది మహిళలు, యువకులు, శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుగులోతు బాలు, కిషన్, హరిరామ్, పార్వతి, హరిసింగ్, కిషన్, రూలీ, సరోజి, క్రాంతి, రుబిలి, నరసింహ, బుజ్జి, అంబాలి, సోమన్న, జ్యోతి, బాలు, చిలికి బుజ్జి సుశీల, డోలి, గణేష్, అక్య, రాగ్య, బోలి, మేఘ్య, సురేష్, సుమన్, తదితరులు ఉన్నారు.

## చీటికి మాటికి కరెంటు పుట్టుకు!

**-పగలు ఉక్కపోత.. రాత్రి దోమల మోత!**

**-పరకాలలో కరెంటు సరఫరా తీరు!**

పరకాల- ప్రభాతవార్త
పరకాల పురపాలక సంఘం పరిధిలో కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలయని పరిస్థితి చీటికి మాటికి పరకాలలో కరెంటు పుటుక్కు ముంటుంది. దరిమిలా పగటిపూట ఉక్కపోత, రాత్రిపూట దోమల మోతతో వినియోగదారులు అవస్థల పాలవుతున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు అంటూ గొప్పలు చెప్పుకుంటోంది. 24 గంటల్లో రెండును తొలగిస్తే నాలుగు గంటలు మాత్రమే వస్తోందని వినియోదారులు, విపక్షలు చెబుతున్నారు. ఒక ట్రాన్స్ ఫర్మార్ వద్ద ఫీజులు కొట్టేసి కరెంట్ పోతే గంటల తరబడి వేచి చూసినా పునరుద్దరణ జరగదని పట్టణంలోని పలు కాలనీలా వాసులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాలంలో గాలులు లేవు. వర్షాలు లేవు. అయినా ఇక్కడ పలుమార్లు కరెంటు ట్రిప్ అవుతూనే ఉంటుందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కరెంటు ట్రిప్‌ల వల్ల హోటల్ వ్యాపారులకు కస్టమర్ నుంచి ఎదురుదాడులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. 24 గంటల కరెంటు అంటు ఇంతేనా అని జనం ప్రశ్నిస్తున్నారు. నిలకడ లేని కరెంటుతో వినియోగదారులు అలమటించే పరిస్థితులు దాపురించాయని విమర్శిస్తున్నారు. పరకాలలో 24 గంటల పాటు కరెంటు సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు అపన్నహస్తం కోసం ఎదురుచూపు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



అనారోగ్యంతో బాదపడుతున్న తెలంగాణ ఉద్యమకారుడు చాగంటి రమేష్ గత 8 నెలల నుండి అనారోగ్యంతో బాదపడుతూ ఎంజిఎం ఆస్పత్రిలోచికిత్స పొందుతున్న చాగంటి రమేష్ మెరుగైన వైద్యం కొరకు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుంది దయచేసి దాతలు ఎవరైనా సహాయం చేయగలరని కోరుకుంటున్న చాగంటి రమేష్ ఫోన్ నెంబర్ 7396064039 నెంబర్‌కు సాయం చేయాలని కోరుకుంటున్నారు.

# హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌ను గద్దెదించాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
గత రెండు పర్యాయాలు ప్రజలను తప్పుడు హామీలతో మోసం చేసి ఏ ఒక్క హామిని నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా శనివారం 29వ డివిజన్‌లో డోర్‌టూ డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర, ఉత్తంరావు దాల్వి, టిపిసిసి ఉపాధ్యక్షులు బి.శోభారాణి, పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న గ్యారంటీ స్కామ్‌లను ప్రజలకు వివరించారు. రామన్నపేటలో ఉదయం గాంధీ బొమ్మ దగ్గర నుండి ప్రజాదీవెన కార్యక్రామం ప్రారంభించి గంగతపుత్ర సంఘం ఎస్సీ కాలనీ కుంటి భద్రయ్య టెంపుల్ వెంకటేశ్వరస్వామి, టెంపుల్ వెనుకాల, పాపయ్యపేట చమన్ మీదుగా సాగి ఓవన్ నగర్



వద్ద ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి ఎలాంటి నిధులు రావటం లేదు. ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం సమకూర్చుకోవడానికే ఉపయోగించుకుంటున్నారు. ప్రజలకు ప్రజలు ఎప్పుడు నిర్భంధం భయభ్రాంతులతో బతకవలసిన దుస్థితి సీఎం ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. ఈ నియోజకవర్గంలో రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడపోయింది. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ వరంగల్ కాజిపేట సిటి ఎంతో వెనుకబడిపోయింది. ప్రజలకు, ప్రజల ఆస్తులకు ఇండ్ల స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధించిన ప్రగతి స్వరాష్ట్రంలో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అమలు చేస్తున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వలేదు. నిరుద్యోగ యువకులకు కార్పొరేషన్ రుణాలు బందు చేశారన్నారు. చేసి రాష్ట్రంలోనే 28వ స్థానానికి నెట్టివేశారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఒరుగంటి పూర్ణ, మాజీ కార్పొరేటర్ బుద్దా జగన్, ఏఐసిసి ఎస్సీ డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల కుమార్, మైనారీన సెల్ జిల్లా చైర్మన్ మిర్జా అజీజుల్లాబేగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, ఐఎన్‌టియూసి జిల్లా చైర్మన్ కూర వెంకట్, ఏఐయూఈబ్ల్యూసీ జిల్లా అద్యక్షురాలు గుంటి స్వప్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంబేద్కర్ రాజు పాల్గొన్నారు.

# జంగాకు పశ్చిమ టికెట్ ఇవ్వకుంటే మూకుమ్మడి రాజీనామాలు

**- కాంగ్రెస్ నాయకులు కట్ల శ్రీనివాస్, జక్కు రాజు**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
మాజీ డీసీసీబీ చైర్మన్ కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డికి వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ టికెట్ ఇవ్వకుంటే మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తామని ఆ పార్టీ నేత కట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. వరంగల్ పశ్చిమలో జంగాకు గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నా పార్టీ అదిష్టానాన్ని కొంత మంది తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతల మనోభావాలు క్షేత్రస్థాయిలో పరిస్థితులపై స్పష్టమైన సమాచారం తీసుకాన్నకే టికెట్ కేటాయించాలని ఆయన తెలిపారు. స్థానికంగా ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న తమ



అభిప్రాయాలను మనోభావాలను అదిష్టానం పరిగణలోకి తీసుకొని జంగా రాఘవరెడ్డికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో మా కార్పొరేటర్లు, మా నాయకులందరం కలిసి కఠిన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. కాజిపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవరెడ్డికి మద్దతుగా కట్ల శ్రీనివాస్, కార్పొరేటర్ జక్కు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టికెట్ ఇంకా ఎవరికి కన్ఫర్మ్ కాలేదు. కార్యకర్తలు ఆందోలన చేందవద్దని అన్నారు. నాయిని రాజేందర్‌రెడ్డి తనకే టికెట్ వస్తుందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇదంతా కూడా ఓ మైండ్ గేమ్ అంటూ కొట్టిపారేశారు. మాకు న్యాయం జరగకపోతే మూకుమ్మడి రాజీనామాలకు సిద్దమని అన్నారు. కష్టాల్లో మా వెన్నంటి నిలిచిన మా నాయకుడు జంగా రాఘవరెడ్డియేనని, ఆయనకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని అన్నారు. టికెట్ ఇచ్చే ముందు నాయిని రాజేందర్‌రెడ్డి చరిత్ర ఎమిటో పార్టీ పెద్దలు తెలుసుకోవాలని అన్నారు. జక్కుల రవి మాట్లాడుతూ కార్యకర్తలను కాపాడుకునే నాయకుడు జంగా రాఘవరెడ్డి అని అన్నారు. 20 ఏండ్లుగా ఎమ్మెల్యే లేకున్నా కాయదర్‌ను కాపాడుతున్నామన్నారు. జంగా వెంటనే మా ప్రయాణం ఉంటుందని తెలిపారు.

# వే టూ న్యూస్ ఆధ్వర్యంలో లిటిల్ స్టార్స్ ఫ్యాషన్ షో

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
సోషల్ మీడియాలో వార్తల సమాచారంతో ముందుండే వే టూ న్యూస్ వరంగల్ ఏడిషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో లిటిల్ స్టార్స్ ఫ్యాషన్స్ షో నిర్వహించారు. హనుమకొండ కాంగ్రెస్ కన్వేన్షన్ హాల్‌లో జరిగిన ఈ ఫ్యాషన్ షో కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, వారి తల్లిదండ్రులు తరలివచ్చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన



మాంగళ్య, కాసం గ్రూప్ యజమాని నమశ్శివాయ హాజరై మాట్లాడుతూ సమాచార రంగంలో వే టూ న్యూస్‌కు ఎంతో ప్రత్యేకత ఉదన్నారు. ప్రతిక్షణం వే టూ న్యూస్ అందించే వార్తలు స్పష్టతకు, వాస్తవానికి చిరునామాగా నిలుస్తుయన్నారు. ఈ కార్యక్రమంలో వే టూ న్యూస్ ప్రతినిధులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో పోలీసుల శాంతి ర్యాలీ

**నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పోలీసులు శాంతి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వరంగల్ అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుమల్ మాట్లాడుతూ ప్రజల ప్రణ రక్షణ కోసం ఎంతో మంది పోలీసులు అమరులయ్యారని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. పోలీసు అమరుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదు కుంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని ఎలాంటి ఆటకాలు కలిగించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రవికుమార్, దుగ్గొండి సిఐ కిషన్, ఎస్ఐలు రవికుమార్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఖానాపురంలో..**

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను స్మరస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాధవ్‌గౌడ్ మాట్లాడుతూ విధుల నిర్వాహణ కోసం తమ కుటుంబాలను సైతం లేక్క చేయకుండా వారి ప్రాణాలను అడ్డుగా పెట్టి శాంతిభద్రతలను కాపాడిన ప్రతి ఒక్క పోలీసు సేవలు వెలకట్టలేవన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, సుమన్, లింగమూర్తి, ఎర్రయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ నివాసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన



ప్రేమికుడు గోపాలమిత్ర నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో సీఐ హతిరాంనాయక్, ఎస్ఐ జానీపాషా చేతుల మీదుగా 'రావి', ఉసిరి మొక్కలు నాటారు. సీఐ హతిరాం నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా సమాజ శ్రేయస్సు కొరకు విధి నిర్వాహణలో తమ ప్రాణాలను అర్పించి పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. రాభోయే తరాలకు మంచి వాతావరణం అందించే విధంగా నేడు వనప్రేమికుడు మొక్కలు నాటే కార్యక్రమం చాలా గొప్పది. ప్రతి ఒక్కరు బాధ్యతగల పౌరులు సమ్మయ్యను ఆదరంగా తీసుకొని విరివిగా మొక్కలు నాటి భావితరాలకు బంగారు కానుక ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని కోరి సమ్మయ్య అభినందించారు.

# నెక్కొండలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నెక్కొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ నెక్కొండ మండల నెక్కొండ పట్టణంలోని 4వ వార్డు నందమూరి నగర్ ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ ఇంచార్జి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ బూత్ కమిటీ నాయకులతో కలిసి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ఎస్సీ కాలనీలోని ప్రతి ఇంటికి తిరిగి వివరిస్తూ నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని కోరారు. ఈ సందర్భంగా నెక్కొండ క్లస్టర్ ఇంచార్జి పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏళ్ల



నుంచి పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బందు పేరుతో దళితులకు మోసం చేసిందని 4 సంవత్సరాల నుండి నెక్కొండ పట్టణంలో ఎంతో మందికి దళిత బందు ఇచ్చారో బిఆర్ఎస్ పార్టీ వారు చెప్పాలని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు హడావిడిగా నెక్కొండలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మాత్రమే దళితబందు ఇస్తానని చెపి పార్టీ కండువాలు కప్పి ఏ ఒక్కరికి కూడా ఇవ్వకుండా బీఆర్ఎస్ వాళ్లు మోసం చేసారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ వారి మాయ మాటలు నమ్మి మోసపోకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఇతర అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మధవరెడ్డికి మద్దతునిచ్చి అఖండ మెజారిటీ నర్సంపేటతో నర్సంపేటలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయి, కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, రామారావు, శిరీష, రాము, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, పేరాల ఉపేందర్, అబ్బదాసు గౌతమ్, ముద్రబోయిన శ్రీకాంత్, కొంగర దినేష్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మిరపలో కుచ్చు బొబ్బెర జెమినీ వైరస్ నివారణ

**నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మిరప పంటలో వచ్చే కుచ్చు బొబ్బెర జెమిని వైరస్‌లకు కెబి ఆర్గానిక్స్‌తో సమర్థవంతంగా నివారించవ్చని కేబి సౌత్ ఇండియా హెడ్ ఎస్పి చారి అన్నారు. శనివారం మండలంలోని చంద్రయ్యపల్లె గ్రామంలో మిరప పంటలో వచ్చు తెగుళ్ల నివారణ చర్యలు అనే అంశంపై రైతు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎస్పీచారి మాట్లాడుతూ క్రిమీ సంహారకాలను వాడి పంటలను, నేలను విషతుల్యం కాకుండా ఆర్గానిక్స్ వినియోగంతో తెగుళ్లను సమం ధ్వంతంగా నివారించడమే కాకుండా పర్యావ రణానికి ప్రమాదం లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నర్సంపేట ఏరియా పరిధిలోని మిరప తోటలో కుచ్చు బొబ్బెర వైరస్ తెగుళ్ల విస్తృతంగా వ్యాపించి ఉన్నాయని వీటి నివారణకు కేబి. ఆర్గానిక్స్‌కు చెందిన వైరో రేజ్ లీటర్ నీటికి 2.0 మిల్లీలీటర్లు చొప్పున నోవాజయిమ్ లీటర్ నీటికి 1.5 మిల్లీ లీటర్స్ చొప్పున బ్యాలెన్స్ స్టిక్ 0.4 ఎంఎల్ చొప్పున అధికంగా ఉంటే రెండు సార్లు సాదారణంగా ఉంటే ఒకసారితో పిచికారి చేసినట్లయితే ఈ వైరస్ తెగులును సమర్థ వంతగా నివారించుకోవచ్చని అన్నారు. అదే విధంగా మిరప మొక్కలు వేరు వ్యవస్థ అభివృద్ధి చెందక చనిపోవడం జరుగుతుందని ఈ విల్టు తెగులు నివారణకు రూట్ ఫిట్‌ను లీటర్ నీటికి 2 ఎంఎల్, బ్యాలెన్సిక్ లీటరు నీటికి 4.04 ఎంఎల్ చెప్తున్న డ్రించిఇన్చెగ్ చేసినట్లయితే మొక్కలు చనిపోవడానికి కూడా నివారిం చుకోవచ్చని అన్నారు. ఆర్గానిక్ మందుల విని యోగం వల్ల భూమ సమతుల్యం పెరుగు తుందని తద్వారా మొక్కలు వేపుకు అభివృద్ధి




చెందుతాయని దిగుబడులు అధికంగా వస్తాయని అన్నారు. భూసారం పెంచేందుకు అవసరమైన ఆర్గానిక్ మందుల వినియోగాన్ని ప్రయో గాత్మకంగా రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో కేపి ఆర్గానిక్ పూణె డెలిగేట్స్ శివాజీ, రిషికేష్, వరంగల్లు, టెరిటరీ టీఎస్ఎమ్‌ఏ దేవేందర్, మార్కెటింగ్ డెలిగేట్స్ ఎస్ బుచ్చిరెడ్డి, వి.రమేష్, బి.మురళీమోహన్, ఎల్. కళ్యాణ్, టి.సురేష్, సిహెచ్ కృష్ణ, ఎల్ నరేష్లతో పాటు 200 మంది రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చెందిన 90 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

**నెక్కొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 90 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. పెద్దకొర్పోలు 40 కుటుంబాలు, బంజరుపల్లి 15 కుటుంబాలు, అజ్మీరమాంగ్యతండా 18 కుటుంబాలు, తోపనపల్లి 17 కుటుంబాలను బిఆర్ఎస్



ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ క్యాక్రమంలో మండల నాయకులు ప్యాక్స్ చైర్మన్ మారం రాము, జలగం సంపత్‌రావు, కొమ్ము రమేష్‌యాదవ్, సంగాని సూరయ్య, గుంటుక సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

## వాచాతి వీర మహిళల పోరాట స్పూర్తికి జేజేలు

**- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి**



**నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ప్రజా సంఘాల ఆద్వర్యంలో వాచతి వీర మహిళల అభినందన సభ బేంబెలి మలహాల్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ 1992లో తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లాలో ఆదివాసి గిరిజన గ్రామం వాచాతిపై ఎర్ర చందనం స్మగ్లింగ్ జరుగుతుంది. అనే నెపంతో పోలీస్, అటవీ అధికారులు, రెవిన్యూ సిబ్బంది దాడిచేసి పురుషులపై దాడులు చేయడమే కాకుండా పదుల సంఖ్యలో మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని దోషులకు శిక్షించాల్సిన ప్రభుత్వం అమాయక గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. బాదిత మహిళలకు, గిరిజనులకు అండగా తమిళనాడు గిరిజన సంఘం, ఐద్వా ఏఐకేఎస్ , కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తదితర వామపక్ష ప్రజసంఘాల సుదీర్ఘ పోరాట వల్ల దాదాపు 215 మంది దోషులకు మద్రాస్ హైకోర్టు శిక్ష విధించి బాధిత గిరిజన మహిళలకు న్యాయం చేసిందని, ఈ తీర్పు దేశంలోని దళిత గిరిజన బలహీనవర్గాలకు బలం చేకూరుస్తుందని, వచాతి గిరిజనుల పోరాటాన్ని స్పూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో వర్గ, సామాజిక అణిచివేతలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్గ సంఘం నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఎస్‌కే. అన్వర్, పెండ్యాల సారయ్య, హన్మకొండ సంజీవ, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, బి.లక్ష్మి, పాతకాల బాబు, గణిపాక విలయంకేరి, నర్సింమరాములు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు కట్టాయ్యపల్లిలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. కటయ్య పల్లికు చెందిన తౌటి చేరాలు మృతిచెందగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆయన స్వగృహానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, వార్డు సభ్యులు మేడి అనూష అనూష ఎల్లాగౌడ్, వనపర్తి, శోభాచేరాలు, గంట వీరన్న, లక్క ఇంద్రయ్య, హంస బ్రద్రయ్య, లక్క రాజు, లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బాదం ప్రవీణ్, రవి తేజలను పరామర్శించిన కాకుల మర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి పీఆర్వో జంగిలి రవి తేజలను బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు శనివారం పరామర్శించారు. గత వారం రోజులుగా ప్రవీణ్, రవి తేజలు వైరల్ ఫీవర్‌తో బాధ పడుతున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న లక్ష్మణ్ బాబు వారి ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కుదుట పడాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని, త్వరగా కోలుకొని ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని, బడే నాగజ్యోతి గెలుపుకు అలుపెరుగక కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, తహీర్ పాషా, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, ఎంపీటీసీ రమేష్ తదితరులు ఉన్నారు.

## పరమేశ్వర బ్రిక్స్ ఆధ్వర్యంలో అన్నదానం

### అన్ని దానాలలో అన్నదానం గొప్పది

### ఎస్సై చల్ల రాజు, టాస్క్‌ఫోర్స్ ఎస్సై తాజోద్దీన్



**వెంకటాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
అన్నిదానాలలో కెల్లా అన్నదానం గొప్పదని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, టాస్క్ ఫోర్స్ ఎస్సై తాజోద్దీన్ అన్నారు. శరన్నావరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద పరమేశ్వర బ్రిక్స్ ఆధ్వర్యంలో శుక్రవారం 500 మందికి మహాన్నదానం కార్యక్రమం మేనేజింగ్ డైరెక్టర్ రామిడి శ్రీరాం రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎస్సై చల్ల రాజు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్సైని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాద యాదగిరి, మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ మిల్కూరి ఐలయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు చింతిరెడ్డి రమణా రెడ్డి, ముప్పు పూర్ణేందర్, పల్నాటి సురేష్, అరవింద్, రామిడి కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై

**వెంకటాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
నేడు జరిగే సద్దుల బ్రతుకమ్మ ఏర్పాట్లను వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు శనివారం పరిశీలించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు క్రాస్ వద్ద సర్పంచ్ మేడబోయిన అశోక్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. బ్రతుక్మకు వచ్చే మహిళలకు ఎలాంటి ఆటంకం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కాగా వెంకటాపూర్ సర్పంచ్ సద్దుల బ్రతుకమ్మకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు



బిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిళ్ల రాజేందర్ పాల్గొన్నారు.

## రాజుపేట-రమణక్కపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బడే నాగజ్యోతి



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో రాజుపేట-రమణక్కపేట గ్రామాలలో వాడవాడ ఎన్నికల ప్రచారంలో పాలుగొన్నా ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి వారికి బతుకమ్మ కోలాటాలు ఆడుతూ, బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు, ప్రజలతో మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వాధించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక, చొరవతో ములుగు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. అలాగే బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో రాబోయే రోజులలో పేద ప్రజలకు వరం అని తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత మంచి తనకు ప్రజలు కష్టాలు తెలుసునని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని నేను ఎమ్మెల్యేగా గెలిస్తే మంగపేట మండల అభివృద్ధికి పాటు పడుతానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసే అభివృద్ధి, బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన కర్రీ చిన్న పుల్లారావు, కొప్పుల రమణ, పయ్యావుల నర్సింహారావు వీరికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గండేటి రాజు యాదవ్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకందం, రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు-ప్రధాన కార్యదర్శి, సాంబశివరావు, నిమ్మగడ్డ ప్రవీణ్, మండల నాయకులు యడ్లపెల్లి నర్సింహారావు, పోలిన హరిబాబు, మల్లికంటి శంకర్, శ్యాంబాబు, కొమరం రాంమూర్తి, చిట్టీమల్ల సమ్మయ్య, కృష్ణ ప్రసాద్, రాయసాహెబ్, హుస్సేన్, కర్రీ శ్రీను, కిరీటం, కేశవులు, కుమార స్వామి రెడ్డి, జయరాజు, శంకర్, తిరుపతి, గుమ్మల వీరాస్వామి, మంచాల నాగేందర్, మంగ పవన్, తేజ, విష్ణు, నాగేష్, కిరణ్, రఘు, వెంకటేష్, రాంబాబు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి మద్దతు తెలిపిన చర్చి పాస్టర్లు

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలంలో చుంచుపెల్లి గ్రామంలో చర్చి పాస్టర్లతో సమావేశమైన ములుగు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి. చర్చి పోస్టర్స్ మాట్లాడుతూ..బడే నాగజ్యోతి గెలుపు కోసం పాటుపడతామని తమ మద్దతు బడే నాగజ్యోతికే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కడుముల లక్ష్మి నారాయణ, మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు చింత చందర్ రావు, మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, వెంకట్ నారాయణ, బోడ శ్రీను, పాయం శోభన్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మండలంలో ఉన్న చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మోతీలాల్ మృతి

### నివాళులర్పించిన గిరిజన సంక్షేమ సేవా సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహేష్ నాయక్



**గోవిందరావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో మాలోతు మోతీలాల్ (35) విష జ్వరంతో శనివారం మృతి చెందారు. అనారోగ్యం బారిన పడగా కుటుంబ సభ్యులు స్థానికంగా ఆసుపత్రుల్లో చికిత్స అందించినప్పటికీ నయం కాలేదు. దీనితో మోతీలాల్‌ను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మహేష్ నాయక్ గ్రామానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతీలాల్ కుటుంబానికి తాము అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట గిరిజన సేవా సమితి సభ్యులు, ఎంపీటీసీ రాంచందర్ నాయక్, రమేష్ నాయక్, లక్ష్మా నాయక్, వెంకటేశ్ నాయక్, చిన్నా నాయక్, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల నుండి బాలలను రక్షించాలి

### ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**ములుగు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
లైంగిక వేధింపుల నుండి బాలలను రక్షించడం మన అందరి బాధ్యతని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలిత శివజ్యోతి అన్నారు. బాలల పరిరక్షణ విభాగం పీఓసిఎస్ఓ చట్టంపై అవగాహన కోసం ప్రత్యేకంగా రూపొందించిన గోడపత్రికలను లలిత శివజ్యోతి, ఎసీ ్ర గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణు గోపాల్, అదనపు ఎస్పీ ఏటూరునాగారం సంకీర్త్, ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత జిల్లా బాలల పరిరక్షన అధికారి ఓంకార్, సిడిపిఓ స్వాతి లతో కలిసి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివజ్యోతి మాట్లాడుతూ బాలబాలికలపై లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు బాలలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించి వారి హక్కులను కాపాడాలని సూచించారు.

# నేడు సద్దుల బతుకమ్మ

### -దామెర చెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు
### -పూల కొనుగోళ్లతో మహిళల సందడి

*పరకాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



తెలంగాణలో ఆడపడుచులు అట్టహాసంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆదివారం జరిగే సద్దుల బతుకమ్మతో తెరపడనుంది. సద్దుల బతుకమ్మ కోసం పరకాల డివిజన్ పరిధిలో వాడవాడ శనివారం ఉదయం నుంచే ఏర్పాట్ల హడావుడి మొదలయింది. సద్దుల బతుకమ్మ తయారీకి అవసరమైన పూల సేంకరణలో ఇంటిల్లిపాది ప్రయాత్నాలలో ఉన్నారు. ఉదయం నుంచే పట్టణంలోని పలు ప్రధాన వీధులలో పూల అమ్మకాలు మొదలయ్యాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవారు. పూల విక్రయాలు కొనసా గిస్తున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే ఈ ఏడాది పూల ధరలు భారీగా పెరిగినా, ఏడాదికి ఒకసారి వచ్చే పూల పండుగ కావటంతో ధరలకు వెరవకుండా పూలను కొనుగోలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి పట్టణంలో స్థిరపడిన కొందరు తమకు తెలిసిన వారితో అక్కడి నుంచి తంగేడు, గునుగు పూలను తెప్పించుకుంటుండగా, ఆ అవకాశం లేనివారు దర ఎక్కువయినా వివిధ ప్రాంతాలలో పూలు కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది పోలిస్తే ఈ సారి కాస్త పెద్ద సైజు బతుకమ్మను తయారు చేయాలనే ప్రయత్నంలో మహిళలు ఉంటే అందుకు అనుగుణంగా మగవారు పూల సేకరణలో తలమునకలుగా ఉన్నారు. సద్దుల బతుకమ్మ కోసం మహిళలు పెద్ద ఎత్తున షాపింగ్ చేస్తున్నారు. చీరెలు రెడిమెడ్ దుస్తులు కొనుగోళ్లు ఇప్పటికే చాలా మట్టుకు పూర్తయినా శనివారం కూడా ఆయా బట్టల షాపులలో మహిళల కొనుగోళ్ల సందడి కొనసాగింది. అదే విధంగా సౌందర్య సాధనాలు విక్రయించే షాపులలో, బంగారం షాపులలో కూడా మహిళల కొనుగోళ్లతో కిటకిటలాడాయి. పూలు, ఇతర కొనుగోళ్లతో పట్టణం కిక్కిరిసి పోయింది. మున్సిపల్ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు కాగా ఆదివారం జరిగే సద్దుల బతుకమ్మకు అధికారులు, ప్రజాప్రతినిదులు విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సద్దుల బతుకమ్మ వేడుక జరిగే పశువుల సంత మైదానం, కుంకుమేశ్వరస్వామి దేవాలయం, దామెర చెరువు, ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలకు పురపాలక సంఘం ఏర్పాట్లు చేస్తోంది. సద్దుల బతుకమ్మ వేడుక జరిగే ప్రాంతాలను చదును చేయటం, దుమ్ము రేగకుండా నీల్లు చల్లటం, ఆయా ప్రాంతాలకు వెళ్లే మార్గాలలో లైటింగ్ ఏర్పాట్లు చేయటం వంటి పనులు జోరుగా కొనసాగుతున్నాయి.

# నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు మార్గదర్శకాలను పాటించాలి

### -వీడియోకాన్ఫరెన్స్‌లో ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

*మహబూబాబాద్, అక్టోబర్21, ప్రభాతవార్త*



ఎన్నికలకోడ్ అమల్లో భాగంగా తనిఖీలో పట్టుబడ్డ నగదు, బంగారాన్ని సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. శనివారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా డిజిపి అంజనీకుమార్‌తో కలసి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ..డబ్బు, బంగారం సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలన్నారు. ఎన్నికల సమయంలో సీజ్‌చేసే నగదు, విచారణ తర్వాత విడుదల చేసే డబ్బు వివరాలు ప్రెస్‌కు అందించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రాజకీయ పార్టీల, అభ్యర్థుల నుండి వచ్చే పిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖితపూర్వక సమాదానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతి నిధులు, అభ్యర్థుల నుండి సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో వచ్చే ధరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలతో పాటు తప్పని సరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనిఖీ వీడియో కెమెరాలో రికార్డు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్‌స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, సామాజిక మాద్యమాల్లో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు, అపోహాలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం రాష్టానికి చేరుకున్న కేంద్ర బలగాలను వస్మృతంగా ఉపయోగించాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్, స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, ఎంసిసి నోడల్ అధికారి నర్మద, సుబ్బారావు, ఖుర్షీద్, సురేష్, కిరణ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహాశీల్దార్లు, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా

### -నేను మళ్లీవస్తా... మిగిలిన పనులు పూర్తి చేస్తా..
### -నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణ పాకాల జర్నలిస్టు హౌసింగ్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల సమీక్ష సమావేశం అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ పేద కుటుంబాలు, చిన్న స్థాయి నుండి వచ్చిన జర్నలిస్టులు వార్త సేకరణ కోసం ఎన్నో ఒడి దొడుకులు ఇబ్బందులను ఎదుర్కొని పనిచేస్తున్న వారి సాధకబాధకాలు నాకు తెలుసని ప్రతి జర్నలిస్టు కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించానని ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న జర్నలిస్టుల వర్గానికి ఉచితంగా స్థలం డబుల్‌బెడ్‌రూమ్‌ల ఇండ్ల నిర్మాణ ప్రక్రియ మొదలైందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే చేసిన అభివృద్ధితో పాటు ఇంకా మిగిలిపోయిన పనులు చాలా ఉన్నాయని నేను వస్తేనే ఆ అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని తెలుపుతూ మీ ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. నేను చేసిన అభివృద్ధి పట్ల చర్చ జరుగుతుందని మళ్లీ ఎమ్మెల్యేగా నేనే వస్తా మిగిలిన పనులు పూర్తి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, హౌజింగ్ సొసైటి కార్యదర్శి రాంకిణ్, కోశాధికారి కుండె సురేష్, ఉపాధ్యక్షులు రడం శ్రీనివాస్, కమిటీ సభ్యులు కారుబోతు విజయ్ కుమార్, ఎర్రబెల్లి విద్యాసాగర్, గొడిశాల సదానందం, ఉగ్గిడి శివుడు, ఎర్రబెల్లి విదాయసాగర్, మేరుగు మోహన్, సత్యనారాయణ, కోదాటి గోపాలకృష్ణ, పొనకంటి స్వామి, అమ్మ రాజు, ఎం.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బ్రతుకమ్మ

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*వెంకటాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బ్రతుకమ్మ పండుగని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్రతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. బ్రతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో పాటలు పాడి, ఆడి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ బ్రతుకమ్మ అంటే ఒక శక్తి అని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ప్రతి రోజు మహిళలకు ఒక పండుగ రోజు కావాలని ఆమె తెలిపారు. అదే విధంగా స్వీప్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. మహిళా ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడమే గాక కుటుంబ సభ్యుల ఓటు హక్కును కూడా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. ఓటు అనేది మన చేతిలో వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న బతుకమ్మ సంబురాలను ఈ సారి కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆడుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.ఎస్ వెంకన్న, ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిడబ్ల్యూఓ ప్రేమలత, టిఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు, కోశాధికారి లాలు నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి మేఘన, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

# ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్, తక్కల్లపెల్లి

*నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆధ్వర్యంలో జిల్లా అధికారుల బృందం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నేడు ఏనుమాముల మార్కెట్ గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎంలను వీవీపీఏటీలను సందర్శించి పరిశీలించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు మరో 8 మంది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మేడం గోడౌన్ ప్రధాన ద్వారం సీజ్ చేసిన తాళమును తీసి ఈవీఎం, వీవీపీఏటీల బాక్సులను పరిశీలించారు. అనంతరం నర్సంపేట వర్ధన్నపేట వరంగల్ ఈస్ట్ నియోజకవవర్గాల పోలింగ్ బూతులను రాండం ద్వారా కేటాయించిన ఈవీఎం, వీవీపీఏటీలను గోడౌన్ నుంచి బయటికి తీసి నియోజకవర్గాల వారిగా కేటాయించి ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నిక రిటర్నింగ్ అధికారులను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో రవీంద్రరావు మాట్లాడుతూ పోలింగ్ సమయంలో ఈవీఎం, వీవీపీఏటీలలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలి. ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి ఏ గుర్తుకు ఓటు వేస్తే ఆ పార్టీకి వస్తాయని ఇందులో ఎటువంటి అనుమానాలు ఉండకూడదని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని తక్కల్లపల్లి రవీందర్రావు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# మెపా కోశాధికారిగా యాకయ్య

*కేసముద్రం రూరల్, అక్టోబర్21,ప్రభాతవార్త*

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేసన్ మహబూబాబాద్ నియోజకవర్గ కోశాధికారిగా మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన పెసర యాకయ్య నియామకమయ్యారు. ఈమేరకు శనివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన మెపా రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్‌చేసే టప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గ దర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైద రాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, రాష్ట్ర డీపీజీ అంజనీకుమార్, ఇతర రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి, ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎంసీఎంసీ, నగదు, బంగారంపట్టివేత, సీ విజల్‌యాప్ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధి కారులతో నిర్వహించిన వీడియో సమా వేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్




సిహెచ్.శివలింగయ్య, డీసీపీ సీతారాంలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీల అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖితపూర్వకంగా సమా ధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారంకు సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యర్థుల నుంచి సువిధ యాప్ ద్వారా ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో వీడియోలను పరిశీలించి ఎంసీఎంసీ ధ్రువీకరించాలని, ప్రతీరోజు ఎంసీఎంసీ, సువిధ యాప్, ఆఫ్‌లైన్ దరఖసాస్తులపై ఎన్నికల అధికారి దృష్టిసారించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయిలో అధికారులకు సంపూర్ణంగా అవగాహన కల్పించాలని, నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్‌చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుందనే అంశాలను తెలియచేస్తూ రశీదు తప్పనిసరిగా అందించా లన్నారు. సీజ్ చేసిన బంగారం నగదు పదిలక్షల కంటే తక్కువైతే వెంటనేజిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలని, పదిలక్షల కంటే ఎక్కువ నగదు సీజ్‌చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే అప్పీల్‌ను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారని అన్నారు. సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం ఇతర విలువైన ఆభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలని, ఎప్పటికప్పుడు నివేదిక నిర్ణీత నమూనాలో సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతీ తనిఖీ వీడియో కెమెరాలో రికార్డు చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వల్ నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తిచేయాలని సూచించారు. వల్ నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించే ఫిర్యాదులను సైతం దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసేవిధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు, అపోహలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# సోషల్‌మీడియాలో గ్రూప్ అడ్మిన్‌లపై చర్యలు తప్పవు

## -.జిల్లా సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని

*ప్రభాతవార్త, ప్రతినిధి, జనగామ :*
సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వాయిస్ మెసేజ్‌లు, వ్యక్తిగత దూషణలు, ఇతర అభ్యర్థుల ఫోటోలు మార్ఫింగ్ చేయడం, ఎలక్షన్స్ సంబంధిత నియమాలను తప్పుగా ప్రచారం చేయడం, ఏ ఇతర అభ్యంతకరమైన పోస్టులు పెట్టినా, ఆ పోస్టుకు మద్దతు ఇస్తూ కామెంట్ చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్‌పై ఎన్నికల నియ మావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని హెచ్చ రించారు. వివిధ పార్టీల కోసం, అభ్యర్థులు సోషల్ మీడియా వేదికలైనా వాట్సప్, యూ ట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమా ద్వారా అనుమతులు లేకుండా ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామ న్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టరే ట్‌లో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్‌ఫ్రీ నంబర్ 1950కి కాల్‌చేసి ఏదైనా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. మూడు నియోజకవర్గాలకు సంబం ధించి రిటర్నింగ్ అధికారుల కార్యా లయాలలో ఎన్నికల సంఘం సూచనలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



**-హెల్ప్‌లైన్ నెంబర్లు..:**
జనగామ రిటర్నింగ్ అధికారి కార్యాలయం - 7416784671, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం - 08711-298066, పాలకుర్తి రిటర్నింగ్ అధికారి కార్యాలయం - 08716-293571.

# ఎన్నికల వ్యయాన్ని అదుపు చేయాలి

## -ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 21 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో ఎన్నికల ఖర్చుని డబ్బు ప్రభావాన్ని అదుపుచేయలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు శాసనసభ స్థానానకి పోటీ చేసే అభ్యర్థి 40లక్షలకంటే ఎక్కువ ఖర్చు చేయకుండా చర్యలు చేపట్టాలని ఎలక్షన్ కమిషన్‌కు విజ్ఞప్తిచేశారు. శాసనసభకు పోటీచేసే ప్రతీ అభ్యర్థి నామినేషన్‌తోపాటు కొత్త బ్యాంక్ అకౌంట్‌లో ఖర్చు చేయాలనుకుంటున్న డబ్బును మొదట డిపాజిట్ చేసి ఆ డిపాజిట్ చేసిన మొత్తం నుంచే వివిధ కార్యక్రమాలకోసం ప్రతీరోజు ఖర్చుపెట్టాలని, అభ్యర్థి చేసిన ఖర్చును ప్రతీరోజు ఎన్నికల



అథారిటీకి సమర్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ప్రతీ నియోజకవర్గంలో ఒక్కొక్క అభ్యర్థి 20నుంచి 50కోట్ల రూపాయల వరకు ఖర్చుపెట్టడానికి సిద్ధపడుతున్నారు అనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను కఠినంగా అమలు చేయడంతోపాటు మరింత నిఘా పెంచాలని అభిప్రాయం వ్యక్తంచేశారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

*కొత్తగూడ అక్టోబర్ 21 ప్రభాతవార్త*
మండలంలోని గుండం గ్రామపంచాయితీ పరిధిలోని గుండం, ఆదిలక్ష్మిపురం గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీనీ వీడి బీఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ గట్టి బాబు అధ్యక్షతన మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు ఆధ్వర్యంలో గుండం నుండి బిట్ల వెంకన్న, కనకం సోమయ్య, మద్ది నర్సయ్య, వడ్డే పోషాలు,ఆదిలక్ష్మిపురం నుండి చింత శ్రీకాంత్, వాసం వంశీ, ఈక కళ్యాణ్, పొనక ప్రశాంత్, వేల్పుల నరేష్ లకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బేరబోయిన సదానందం, గుళ్ళపల్లి శ్రీను, బోడ రవి, గ్రామపార్టీ నాయకులు ఉత్తరయ్య, కంది అనీల్‌రెడ్డి, దానం నారాయణ, బొల్లం రాంమోహన్, గట్టి వీరస్వామి, సత్యనారాయణ, తుంపల్లి వినయ్, దానం వెంకన్న, రాంబాబు, తోట మాదవులు, కొట్టె వెంకన్న, కంది వెంకన్న, పొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ బానోతు వీరన్న పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో

# బతుకమ్మ వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



వరంగల్ నగరంలోని సంరక్ష సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్య బృందం ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి వైద్య నిపుణులు, సిబ్బంది సంబరాల్లో పాల్గొని బతుకమ్మ ఆడి, పాడి అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్లు సంధ్య, మాధవి మాట్లాడుతూ యావత్ ప్రజానీకానికి బతుకమ్మ దసరా పండుగల శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలోనే అతిపెద్ద పండుగను సంరక్షణ ఆస్పత్రిలో జరుపుకోవడం చాలా ఆనందదాయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంధ్య, మాధవి, వైష్ణవి, సరితశ్రీ, విద్యాధరి, కల్యాణి, గౌతమి, శైలజ, జ్యోతి, భారతి, అక్షయ, రాజేశ్వరి, ప్రియదర్శిని, ఉమాదేవి, చందన, రజిత, సుజాత, రమ, తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయాలకు ప్రతిరూపమైన బతుకమ్మ ఆడి, పాడి అలరించిన విజేతలకు సురక్ష ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ పోల నటరాజ్, వైస్‌చైర్మన్‌లు బహుమతులు ప్రదానం చేశారు.

## తూర్పులో వైభవంగా

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా పెరుకవాడ రైల్వే గేట్‌లో శ్రీ హనుమాన్ నవయువత గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో బిఆర్ఎస్ నాయకులు, 33వ డివిజన్ ఇంచార్జి వడ్డె కోటి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. అనంతరం నగరంలోని ఆయా డివిజన్లలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొటరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షులు మీరిపల్లి వినయ్, డివిజన్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీలోకి దేవ్ సింగ్

*ములుగు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*
ములుగు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులుగా రిటైర్డు మున్సిపల్ కమీషనర్ భూక్య దేవ్ సింగ్ ను నియమిస్తూ ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన దేవ్ సింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ తనను కమిటీలోకి తీసుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జనగామ వార్త

# మీ భవిష్యత్‌కు నాదీ భరోసా

**-బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ, అక్టోబరు 21 ప్రభాతవార్త :*

మీ భవిష్యత్‌కు నాదీ భరోసా అంటూ జనగామ ప్రజలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ మండలం వెంకిర్యాల, అడవికేశ్వాపూర్ పెద్దతండా గ్రామాలలో పర్యటిస్తూ ఓటర్లతో ముచ్చటించి ఓటర్ల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలపై తాను గెలవగానే మొట్టమొదటి పనిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాంది పలుకుతానని, ప్రతీ ఒక్కరు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఇతర పార్టీల మాటలు



నమ్మి ఓటర్లు ఆగం కావద్దని, ఓటరు తమ ఓటుహక్కును సరైన పద్ధతిలో వినియోగించుకుని బీఆర్ఎస్ పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా పలువురు ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా కార్లతో భారీ ర్యాలీ

*దేవరుప్పుల, అక్టోబరు 21 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రానికి విచ్చేసిన హైదరాబాద్ డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతుగా కార్లతో భారీ ర్యాలీకి పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర రామిరెడినడ, ఏల సుందర్, చింతరవి, కోతిప్రవీణ్, సోమనర్సయ్య, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో అధికారంలో కాంగ్రెస్

**- యువత చూపు కాంగ్రెస్ వైపు**

**- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*



రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జనగామ పట్టణంలోని వివిధ వార్డులనుంచి యువకులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంవత్సరంలో రెండులక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్నారు. యువ వికాసం పేరుతో విద్యార్థులకు ఐదులక్షల రూపాయల విద్య భరోసా కార్డులు అందించడం జరుగుతుందని, తెలంగాణలోని అన్ని మండలాల్లో విద్యార్థులకోసం ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని మాయ మాటలతో యువకులను మోసం చేశారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే యువకులకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన పొట్లపల్లి శ్రీధర్‌రావు

*చిల్పూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలంగాణ పండుగ మన పండుగ బుతకమ్మ అని ఆడబిడ్డలు అందరు తీరొక్క పూలతో సంతోషంగా బతుకమ్మ ఆడుకోవాలని బతుకమ్మ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, లోడం రజిత రవీందర్, మాజీ మండల అధ్యక్షులు పొలపెల్లి రంజిత్‌రెడినడ, జిల్లా యువసేన నాయకులు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం**

*రఘునాథపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త :*



సమాజంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులు మాత్రమేనని, దేశ రక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ దేశరక్షణలో అమరులైన పోలీసు కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు, వర్ధన్నపేట ఏసీపీ డి.రఘుచందరన, సీఐలు ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాయిరమణ, నట్లరాజు, ఎస్ఐలు చాగర్లరఘుపతి, వినయ్‌కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్, బండి హరికృష్ణ, పోలీసు సిబ్బంది యుగంధర్, వీరన్న, రాజు, నవీన్, నాగరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

*చిల్పూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు చిల్పూర్ గ్రామ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్-సంతోష, ఉద్దెమారి అనిల్‌కుమార్-మమత, కుటుంబ సభ్యుల పేరున అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.



## మహిళా రిజర్వేషన్ల సత్వర అమలుకు బతుకమ్మ ఆడుదాం

**-ఐద్వా జిల్లా కార్యదర్శి షబానా**

*జఫర్‌గడ్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*



తమ్మడపల్లి జి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి ఆటపాట, కోలాటంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షబానా మాట్లాడుతూ బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు మహిళలకు తగిన గౌరవం కల్పించాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకపడ్డాయని విమర్శించారు. అందుకు ఉదామరణ మణిపూర్ ఘటన అని, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాలు అవసరమన్నారు. తరుచుగా మహిళలపై జరుగుతున్న హింసను దాడులను అరికట్టేందుకు నిరంతరం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అలుపులేనిపోరాటం చేస్తున్నదన్నారు. ఐద్వా సంఘం తరుపున జిల్లా ప్రజలందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుండెబోయిన రోజ, చొప్పరి వెంకటమ్మ, నక్క అనూష, గుర్రపు శృతి, రాపర్తి రజిత, రాపర్తి నీలమ్మ, రాపర్తి లక్ష్మీ, ఉప్పునూతుల ఎల్లమ్మ, పుషమ్మ, ఎల్లమ్మ, సంపూర్ణ, పిచ్చమ్మ, రజిత, శారద, రజని తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కొమ్మూరి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త :*



ఇటీవల అనారోగ్యంతో నాగిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన మంతపురి ప్రభాకర్ మరణించగా వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బచ్చన్నపేట ఎంపీటీసీ నల్లగొని బాలకిషన్, డిడిగ రమేష్, మోహన్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లి నాయకులు శ్రీనివాస్, కుక్కల రాములు, ప్రభాకర్, మంతపురి సుధాకర్, బాలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగపురం ఇందిరను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



**చిల్పూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సింగపురం ఇందిరకు టికెట్ రావడం జరిగిందని ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సింగపురం ఇందిరను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికోసం కృషిచేసిన మాజీ జిల్లా అధ్యక్షుడు జంగారాఘవరెడ్డికి వరంగల్ నుంచి టికెట్ ఇవ్వాలని కోరడం జరిగింది తప్ప టికెట్ ఇవ్వకపోతే ఏ నాయకులు రాజీనామా చేస్తామని అనలేదన్నారు. ఈ ఎన్నికల్లో సింగపురం ఇందిరను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో గడ్డమీది సురేష్, కొల్లూరు శివకుమార్, గాదె రమేష్, ఐలయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఛాంపియన్ షిఫ్ పోటీల్లో విద్యార్థుల హవా

**తొర్రూరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త**




తెలంగాణ పవర్ ఫిట్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న బెంచ్ ఫ్రెష్ ఛాంపియన్షిప్ పోటీలలో తమ సత్తా చాటారు తొర్రూరు మండల కేంద్రానికి చెందిన సాయిరాం హైటెక్ మల్టీజిమ్ విద్యార్థులు సబ్ జూనియర్ 65 కేజీల బెంచ్ ఫ్లస్ విభాగంలో మహమ్మద్ షోయబ్ అలాగే జూనియర్ విభాగం 75 కేజీల బెంచ్ ఫ్లస్‌లో టి రాజు మొదటి స్థానాలలో ఎంపికైనట్లు జిమ్ ట్రైనర్ రావుల వెంకటేష్ తెలిపారు.ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు నవంబర్ 22 నుండి 27 వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ట్రైనర్ వెంకట్ మాట్లాడుతూ మొదటిసారిగా తొర్రూరు నుండి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం పట్ల విద్యార్థులను అభినందించారు.ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

## అమ్మవారి మంటపలో హోమం పూజ

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి మంటపంలో శనివారం హోమం పూజ నిర్వహించారు. విజయదుర్గ అమ్మవారి ఆశీసునసలతో ఏ దోషాలు ఉన్నా తొలగి విజయాలు సాధిస్తామని, ఆయురారోగ్యాలతో పసుపు కుంకుమలతో పిల్లా పాపలతో పచ్చగాఉంటామని అందరూ బాగుండాలని అమ్మవారికి పూజలు చేశారు. జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు, తొగరు శివ, స్వరూప దంపతులు, దుర్గేష్, మహేష్, సంపత్, రఘు, కుమార్, సంతోష్‌కుమార్, సురేష్, వంశీ, మనికిషన్, వరసురజ్, గీరవాణి, శ్రావణ్, నాగ, విశాల్, భానుశ్రీ, ఆనంద్, యూసఫ్, రమేష్, సుందర్, గంగాధర్, సతీష్, శ్రీకాంత్, కృష్ణ, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన ఎంపీడీవో

**చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చంద్రుగొండలోని గంటే వీరయ్యకుంట వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌ను ఎంపీడీవో రేవతి శనివారం పరిశీలించారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా సదుపాయాలను పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ప్రజల సమస్యలపై స్పందించండి

### - సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రేవతి

**చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** ప్రజల సమస్యలపై సత్వరమే స్పందించాలని ఎంపీపీ బానోత్ పార్వతి అధికారులకు సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజల సమస్యలు అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రతినిధులు చెప్పినా కానీ స్పందించడం లేదని అన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్‌లపై చట్టపర చర్యలు

### - జూలూరుపాడు సీఐ శ్రీనివాసరావు

**చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:**



సామాజిక మాధ్యమాల్లో రాజకీయ పరంగా వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు, వీడియోలు పోస్టు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జూలూరుపాడు సీఐ ఎం. శ్రీనివాసరావు హెచ్చరించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎన్నికల నియమావళిపై రాజకీయ నాయకులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులను బాధ్యులను చేస్తూ గ్రూప్ అడ్మిన్‌పై 1ఏ కేసు నమోదు చేస్తామని అన్నారు. రాజకీయ నాయకులు సంయమనం పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై మాచినేని రవి, ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, నాయకులు భోజ్యా నాయక్, దారా వెంకటేశ్వరరావు, నల్లమోతు రమణ, కృష్ణారెడ్డి, ఏడుకొండలు, రసూల్, దారం గోవిందరెడ్డి, సూరా వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చాతకొండ బెటాలియన్‌లో అమరవీరుల దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో అదనపు కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అసువులు బాసి అమరులు అయిన పోలీసులకు వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమాండెంట్‌లు సీతారాం, నాగేశ్వరరావు, కాళిదాసు, వీరన్న, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, బెటాలియన్‌లో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్‌ను సందర్శించిన ఎస్సై

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:** మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో ఉన్న బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను ఎస్సై సంతోష్ పరిశీలించారు. అత్యంత వైభవంగా జరిగే ఈ బతుకమ్మ నిమజ్జన కార్యక్రమానికి ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా పోలీసుల తరపున సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనం నాగేశ్వరరావు, సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, కోనేరు పూర్ణచందర్‌రావు, అన్వర్‌పాషా, వట్టికొండ సాంబశివరావులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## టెన్నీస్, వాలీబాల్ సబ్‌జూనియర్ జట్టుకు కోచ్‌గా నేనావత్ సురేందర్

**జనగామ, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



ఈనెల 22, 23, 24తేదీల్లో 25వ నేషనల్ చాంపియన్‌షిప్ పూణేలో జరుగుతుండగా జాతీయస్థాయి టెన్నీస్, వాలీబాల్ పోటీలకు గాను తెలంగాణ సబ్‌జూనియర్ జట్టుకు కోచ్‌గా జనగామ జిల్లా ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి చెందిన నేనావత్ సురేందర్ బాధ్యతలు తీసుకున్నారు. సురేందర్ ప్రస్తుతం జనగామలోనిగ్రీన్ హుడ్ స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.

## పండగ వాతావరణాన్ని తలపెట్టిన ప్రధాన కూడలి

**దేవరుప్పుల, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం జనగామ-సూర్యాపేట జాతీయ రహదారి ప్రధాన చౌరస్తా బతుకమ్మ దసరా పండుగ వాతావరణంతో రద్దీగా ఏర్పడింది. సద్దుల బతుకమ్మ, దసర పండుగ సందర్భంగా బట్టల దుకాణాలు, కిరాణ దుకాణాలు, పూలదుకాణాల్లో ఆడపడుచులు, పిల్లలతో రద్దీగా వాతావరణం చౌరస్తాలో నెలకొంది.

## దుర్గామాత నవరాత్రుల సందర్బంగా శివాజీయూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**బచ్చన్నపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలకేంద్రంలోని హైస్కూల్ ఎదురుగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఉన్న దుర్గామాత నవరాత్రుల సందర్భంగా శనివారం ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు యూత్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, వద్ది వెంకటయ్య అన్నదానం కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, సందీప్ గుప్తా, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, సోషల్‌మీడియా కన్వీనర్ పడిగెల కరుణాకర్‌రెడ్డి, వార్డు మెంబర్ కవ్వం కరుణాకర్‌రెడ్డి, బొమ్మన సందీప్, ఎండి.జావిద్, దిలీప్‌రెడ్డి, శివకుమార్, పోచంపల్లి శ్రీనివాస్, డాక్టర్ ఉమాకాంతం, సందీప్, శివాజీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**చిల్పూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం తాటికొండ గ్రామంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా అక్రమ మద్యం అమ్ముతున్న శ్రావణ్‌ను పోలీసులు విచారించి అతని వద్దనుంచి 19వేల విలువైన 25లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాజు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మితే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## సద్దుల బతుకమ్మ కోసం....సందడే, సందడీ......

### కిక్కిరిసిన పూల, బట్టల, ఫ్యాన్సీ షాపులు

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి,అక్టోబర్21



సద్దుల బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని పట్టణంలోని దుకాణాలు కొనుగోలుదారులతో శనివారం కిక్కిరిసిపోయాయి. ఏ దుకాణం ముందు చూసినా కొనుగోలుదారులతో ఆయా దుకాణాలు సందడి సందడిగా మారాయి. బట్టలు, కిరాణం, బంగారం, ఫ్యాన్సీ, కంగన్‌హాల్ దుకాణాల వద్ద మహిళలు, ప్రజలు కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, గణేష్‌చౌక్, జయశంకర్ బొమ్మ సెంటర్ వద్ద దుకాణాలు వినియోగదారులతో కలకలలాడాయి. అంతేకాకుండా పట్టణంలోని ప్రధాన రోడ్డులో ఆదివారం పెద్ద బతుకమ్మ సందర్భంగా బంతి, చామంతి, గుమ్మడి, తంగెడు, వల్లిపూలు, ఇతర పూల విక్రయాలు జోరుగా సాగాయి. మహిళలు అధిక సంఖ్యలో కొనుగోలు చేసేందుకు తరలివచ్చారు. పండుగ సందర్భంగా పలు రకాల అవసరాల కోసం దుకాణాల వద్ద జనసమూహం శనివారం రోజంతా పెరిగిపోయింది. అంబేద్కర్ సెంటర్ వద్ద జనసమూహం ఎక్కువ కావటంతో ట్రాఫిక్ నియంత్రణ సైతం ఇబ్బందిగా మారింది. ఇతర ప్రాంతాలకు పండుగ కోసం వెళ్లే వారు బస్టాండ్‌లో తమ బస్‌ల కోసం వేచి చూశారు.

## ఈనెల 22న సద్దుల బతుకమ్మ, 23న దసరా పండుగ

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి,అక్టోబర్21



ఈనెల 22న సద్దుల బతుకమ్మ, 23న దసరా పండుగను జరుపుకోవాలని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయం ప్రధమ అర్చకులు డింగరి లక్ష్మీనర్సింహాచార్యులు తెలిపారు. ముక్తేశ్వర సిద్ధాంతి పంచాంగం ప్రకారం ఈ రెండు పండుగలను వైభవంగా జరుపుకొని శ్రీ దుర్గామాత కృపకు పాత్రులు కావాలని ప్రజలను కోరారు.

## మహాలక్ష్మిదేవిగా అమ్మవారు దర్శనం

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి,అక్టోబర్21

భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రోత్స వాలను పురస్కరించుకొని శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవిగా దర్శనమిచ్చారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పట్టణంకు చెందిన నేరేళ్ల మంగ శ్రీనివాస్ పుణ్య దంపతులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. శ్రీ అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భోగభాగ్యాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ తరపున భగవంతున్ని కోరుకున్నారు.



# నాటి ఎన్నికల హామీలను నెరవేర్చిన

### మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా....

### దొంగ ఏడుపులు, అబద్ధపు వాగ్దానాలు నాకు రావు...

### భూపాలపల్లి బిఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి,అక్టోబర్21

నాటి ఎన్నికల సమయంలో పట్టణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నూరు శాతం అమలు చేశానని, మరో సారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని బిఆర్‌ఎస్ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. నాకు దొంగ ఏడుపులు, అబద్ధపు వాగ్దానాలు రావని, భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మానిఫెస్టోను ఏర్పాటు చేస్తున్నానని ప్రకటించారు. శనివారం



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 4,5,6,7,23,24,25,26 వార్డులలో బిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎన్నికల ఇంచార్జీ బస్వరాజు సారయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నాకు ఒక్క సారి ఓటు వేసి గెలిపిస్తే పట్టణంలోని నీటి సమస్యను పరిష్కరించటం జరిగిందని, ఎన్నికల హామీలో భాగంగా మెడికల్ కాలేజి, సింగరేణి కార్మికులకు 1000 క్వార్టర్స్ నిర్మాణం, రెండు పడకల ఇండ్లు, ప్రతి వార్డులో అంతర్గత రోడ్లు, నాలుగు దిక్కుల స్మశాన వాటికలు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పట్టణంకు బ్రతువుదెరువు కోసం వచ్చి స్థిరపడిన యాదవకాలనీ, కృష్ణకాలనీ, సుభాష్‌కాలనీ వాసులకు ప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి సంస్థలో ఉన్నటువంటి భూములకు పట్టాలను ఇప్పించామన్నారు. పురపాలక శాఖ మంత్రి కేటిఆర్‌ను ఒప్పించి కోటి రూపాయల నిధులను తీసుకురావటం జరిగిందని, మరో సారి అవకాశం కల్పిస్తే జిల్లాకు మైనింగ్ కాలేజి, పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని సౌకర్యాలను కల్పించుటకు కృషి చేస్తామని ప్రకటించారు. జిల్లాలోని ప్రధాన కులాలకు వారి ఆత్మగౌరవ భవనాలకు ప్రభుత్వ స్థలాలను అందించి 10 కోట్ల నిధులను కేటాయించామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్‌లు హాజరయ్యారు.

## నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటం

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి,అక్టోబర్21



సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) ముందుంటుందని ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో పలు రకాల కారణాలతో డిస్మిస్ అయిన కార్మికుల విషయంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టి యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేయటం జరిగిందన్నారు. ఈ విషయంలో స్పందించిన యాజమాన్యం కొన్ని నియమాలతో తిరిగి ఉద్యోగాలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపిందని, ఎటువంటి నిభందనలు లేకుండా డిస్మిస్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల కోడ్‌ను చూపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం లాభాల వాటాను కార్మికులకు ఇచ్చే విషయంలో వాయిదా వేయాలని కుట్రలు చేయగా కార్మికుల పక్షాన పోరాట కార్యక్రమాలను చేపట్టామన్నారు. దిగి వచ్చిన సింగరేణి సంస్థ ఎట్టకేలకు లాభాల వాటాను కార్మికుల ఖాతాలో వేయటం జరిగిందని వెల్లడించారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి,అక్టోబర్21

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద శనివారం సీఐ రాంనర్సింహారెడ్డి ఆద్వర్యంలో ఎస్ఐ శ్రావన్‌కుమార్ వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా నల్లమొక్క రవి వద్ద నుండి 1,50,000, సాద సురేందర్‌రెడ్డి నుండి 165 గ్రాముల బంగారం సీజ్ చేశారు. ఇద్దరి నుండి సీజ్ చేసిన నగదు, బంగారంను తగు చర్య నిమిత్తం భూపాలపల్లి నియోజక వర్గ రిటర్నింగ్ ఆఫీసర్‌కు అప్పగించటం జరుగుతుందని సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు.



# బీజేపీ భరోసా యాత్రకు విశేష స్పందన

### గడపగడపకు ప్రచారం చేసిన కీర్తిరెడ్డి

### అధిక సంఖ్యలో హాజరైన బీజేపీ శ్రేణులు

ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి,అక్టోబర్21

భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి నియోజక వర్గంలో చేపట్టిన భరోసా యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శనివారం వరకు మూడు రోజుల పాటు ఆరు మండలాల్లో సాగిన భరోసా యాత్ర సందర్భంగా ఇంటింటికి గడపగడపకు వెళ్లి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన కీర్తిరెడ్డి కేంద్రంలో నరేంద్రమోడి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను వివరించటం జరిగింది. కీర్తిరెడ్డి చేపట్టిన భరోసా యాత్ర సందర్భంగా అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రచారంను ముమ్మరంగా చేపట్టారు. ఈనెల 19న చిట్యాల, టేకుమట్ల, ఈనెల 20న



మొగుళ్లపల్లి, రేగొండ, ఈనెల 21న శాయంపేట, గణపురం మండలాల్లోని కొన్ని గ్రామాల్లో యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ నన్ను గెలిపించండి, నేను మీకు రుణపడిఉంటా, నియోజక వర్గ ప్రజలకు సేవ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వారందరికి అందేలా చూస్తామని, తమ అవసరాల కోసం పార్టీలు మారే వారిని తరిమి కొట్టాలని ఓటర్లను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఉచితంగా విద్య, వైద్యం, సంక్షేమ పథకాలను అమలు చేస్తామని, రైతులను ఆదుకుంటామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుతామని, మహిళలకు తగిన ప్రోత్సాహం కల్పిస్తామంటూ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని భరోసా యాత్రలో కోరారు. భరోసా యాత్రలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఆయా మండలాలకు చెందిన మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్21, (ప్రభాతవార్త)



రాష్ట్రంలో త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వి.ఎస్ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ పర్కాల వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం గ్రామంలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షులు అమలుకు నోచుకోని హామీలు ఇస్తున్నారని వాటిని ప్రజలు ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల్లో సిఎం కేసిఆర్‌పై ప్రగాఢ నమ్మకం ఉందని రాబోయే ఎన్నికల్లో సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అన్నారు.

## ముచ్చర్లలో వైభవంగా బతుకమ్మ వేడుకలు



కామేపల్లి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త): తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో వైభవంగా శనివారం నిర్వహిస్తున్నారు.వేడుకలను పురస్కరించుకుని తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల వద్ద ఆడబిడ్డలు ఆట పాటలతో సందడిగా గడుపుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాటోత్ జాయి లూసీ, పీఏసీఎస్ అధ్యక్షుడు తీర్దాల చిదంబరరావు భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు శాలువా కప్పిపూలమాలతో ఘనంగా సత్కరించారు.బతుకమ్మ వేడుకలతో గ్రామంలో కోలాహలంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## దుర్గామాతకు చైర్మన్ పాండురంగారెడ్డి పూజలు

పెద్దవూర, అక్టోబర్ 21 (ప్రభాతవార్త): మండలంలోని చలకుర్తి గ్రామంలో భవాని యాత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన భవాని మాత మండపాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్ మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. దుర్గాదేవి అలంకారం ఏడవ రోజు దుర్గతులను నాశనం చేసే శ్రీదుర్గాదేవి అలంకారం..రురుకుమారుడైన దుర్గముడు అనే రాక్షసుని సంహరించి అష్టమి రోజునే కనుక ఈ రోజును దుర్గాష్టమి అని, దుర్గముని సంహరించిన అవతారం కనుక దేవిని దుర్గా అని పిలుస్తారు. శ్రీదుర్గాదేవి ఉగ్ర స్వరూపిణి కనుక ఈ దేవిని దుర్గా అష్టోత్తరాలు, శ్రీలలితా సహస్రనామాలతో పూజిస్తారు. ఎందుకంటే లలితా పరమశాంత రూపం కనుక. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగేండ్ల కృష్ణారెడ్డి, శంకర్‌గౌడ్, స్వామి, తరుణ్‌రెడ్డి, వెంకటయ్య, చంటి, పవన్, శ్రావణ్, సైదిరెడ్డి, రమేష్‌చారి, గాలి నరేందర్‌రెడ్డి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, శివానందరెడ్డి, మెయిన్‌పాషా, సందీప్, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి

పెద్దవూర, అక్టోబర్ 21 (ప్రభాతవార్త): అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని పెద్దవూర ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శా ంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఏఎస్ఐ వెంకటిరెడ్డి, ఆనందయోగి, సిబ్బంది కిషన్, కోటయ్య, రాజు, రవి పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన బుసిరెడ్డి

పెద్దవూర, అక్టోబర్ 21 (ప్రభాతవార్త): మండలంలోని చింతపల్లి గ్రామంలో కంచర్ల కోటయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకుని వారిని, వారి కుటుంబాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించారు. పేదలను ఆదుకోవడంలో మరింత ముందుంటానన్నారు. వీరి వెంట ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, ప్రభావతిసంజీవరెడ్డి, షమి మ్మజనార్దన్‌రెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, వివిఎస్ ప్రసాద్, చింతపల్లి గ్రామస్తులు, పాల్గొన్నారు.

## వీరభద్రునికి సర్వాభరణాలు





కురవి, అక్టోబర్21, (ప్రభాతవార్త)

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారికి మహబూబాద్‌కు చెందిన బొల్లం కుటుంబీకులు రూ.11లక్షల విలువైన వెండితో తయారుచేసిన సర్వాభరణాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేయించి వెండి ఆభరణాలు అలంకరించి ఆలయ కార్యనిర్వాహణ అధికారి సత్యనారాయణకు సమర్పించారు. స్వామివారికి వెండి ఆభరణాలు అందజేసిన వారిలో బొల్లం యాకయ్యలింగం -భారతలక్ష్మి దంపతుల కుమారులు బొల్లం నాగేశ్వర్‌రావు-సరస్వతి, బొల్లం శివకుమార్-శ్రీలత, బొల్లం రవీందర్(లేట్)-లక్ష్మి దంపతులు ఉన్నారు.

-కాగా ఆలయంలో నేడు చండీహోమం, 23న శమీపూజ, తదుపరి స్వామివారి గ్రామసేవ, 24న పూజా కార్యక్రమం, 25న అమ్మవారి గ్రామసేవ, తదుపరి నిమజ్జనం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు.


## మిరపపంట నష్టపరిహారం చెల్లించాలి



కురవి, అక్టోబర్21, (ప్రభాతవార్త)

గుబ్బతెగులుతో పంటనష్టపోయిన మిరప రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గుబ్బతెగులు సోకిన మిరప పంటను రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిరప పంటను రైతులు ఎన్నో ఆశలతో సాగుచేస్తున్న క్రమంలో గుబ్బతెగులు సోకి పూత, కాత లేకుండా నిట్టనిలువునా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. రకరకాల మందులను పిచికారి చేసి అప్పులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యానవనశాఖకు సంబందించిన అధికారులు కళ్ల ఉండి చూడలేని కబోదిలా వ్యవహరించడం రైతాంగంపట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులపై చర్యలు తీసుకొని పంటనష్ట పరిహారాన్ని పరిశీలించి ఇప్పటికైనా రైతాంగానికి పంటనష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు నాగేశ్వర్‌రావు, నాయకులు పొగుల శ్రీనివాస్‌గౌడ్, కరణం రాజన్న, కురియాల వీరన్న, కృష్ణ, శివ, అశోక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్21, (ప్రభాతవార్త)

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో ఘనంగా సంబరాలు అంబరాన్నంటాయి.ఇందులో భాగంగామండలంలోని సోమ్లతండా గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహానికిశనివారంప్రత్యేకపూజాకార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామస్తులు కోలాటాలు, చిరుత భజనలు తదితర పాటలు పాడుతూ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పనిచేయాలి



మరిపెడ, అక్టోబర్21, (ప్రభాతవార్త)

త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒ సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దీన్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని పలు వార్డుల్లో కరపత్రాలు పంచుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీ కార్యకర్తల్లో చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే పక్కకు పెట్టి కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని దానిని బద్దలు కొట్టడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, అజీజ్, భాష, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

మరిపెడ, అక్టోబర్21, (ప్రభాతవార్త)

మరిపెడ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 27న ఉన్నందున ఈ సమావేశాన్ని ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపిడివో దన్‌సింగ్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తదుపరి మండల సర్వసభ్య సమావేశం ఎప్పుడు నిర్వహించేది తేదిని ప్రకటిస్తామన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలకు పకడ్బందీ ఏర్పాట్లు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్21, (ప్రభాతవార్త)

నేడు జరుగబోయే సద్దుల బతుకమ్మ సంబరాలకు జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం సంబంధిత ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట గద్దె రవి ఉన్నారు.

## సీజర్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో నగదు సీజ్

మహబూబాబాద్, అక్టోబర్21, (ప్రభాతవార్త)

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు 7గురి నుండి మొత్తం 11.3లక్షలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని సీజర్ డిస్పోజల్ కమిటీ జిల్లా సహకార జిల్లా అధికారి సయ్యద్ ఖుర్షీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ నియోజకవర్గంలో ముగ్గురు వ్యక్తుల నుండి రూ.6.35లక్షలు, డోర్నకల్ నియోజకవర్గంలో నలుగురు వ్యక్తుల నుండి రూ.4.68లక్షలను సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటిలో మొత్తం మహబూబాబాద్ నుండి రూ.5.5లక్షలు, డోర్నకల్ నుండి 1లక్ష విడుదల చేయుటకు కమిటీ నిర్ణయించిందని తెలిపారు. మిగిలిన కేసులను కూడా సత్వరమే పరిశీలించి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు ఎవరు కూడా రూ.50వేలకు మించి నగదు, రూ.10వేలకు మించి వస్తుసామాగ్రి తీసుకెళ్లరాదని అలా తీసుకెళ్లాల్సి వస్తే తగిన ఆధారాలతో తీసుకెళ్లాలని తెలిపారు. సీజ్‌చేసిన వస్తువులు, నగదు విషయంలో తమ అభ్యర్థనలను తగిన ఆధారాలతో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి నెంబర్:9100115688ను సంప్రదించాలని తెలిపారు.

# సభ్యత్వం లేని వారికి పదవులు ఇవ్వడం సరికాదు

నెల్లికుదురు,అక్టోబర్ 21,ప్రభాతవార్త

మండలంలోని ఆలేరు గ్రామ కాంగ్రేస్ పార్టీలో కనీసం ప్రాథమిక సభ్యత్వం లేనివారికి పార్టీ పదవులు కట్టబెట్టడం సమంజసం కాదని ఆలేరు కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాలేరు మల్లేషం,సీనియర్ నాయకులు కోరే శ్రీనివాస్‌లు కమిటీలు వేస్తున్న నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలో ఆలేరు గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారితో పాటు పలువురు గ్రామ కాంగ్రేస్ నాయకులు మాట్లాడుతూ... బిఅర్ఎస్ పార్టీకి 'బి' టీంగా పనిచేస్తున్న అలేరు గ్రామానికి చెందిన కనీసం పార్టీ సభ్యత్వం లేని మందరవికి మండల కార్యదర్శి పదవి ఇవ్వడంపై తీవ్రంగా విమర్శించారు. బిఅర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న వారికి పార్టీ పదవులు ఇవ్వడం అంటే,పార్టీలో క్రీయాశీలకంగా పనిచచేస్తున్న వారిని అవమాన పర్చడమే అన్నారు.తక్షణమే బ్లాక్,మండల అధ్యక్షులు పునరాలోచించి నియామకాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీలో ఏలాంటి గ్రూపులు లేకుండా పార్టీ గెలుపుకోసం కృషిచేస్తున్నామని, ప్రతి ఒక్కరు ఇదే స్పూర్తితో పనిచేయాలని సూచించారు. ఈ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె గౌస్ పాష,వార్డు సభ్యులు ఎడెల్లి రజిత ఉప్పలయ్య, బిక్షపతి, పద్మ కృష్ణమూర్తి, సురేష్,రమేష్, లక్ష్మి నారాయణ, వీరన్న,శివ,హరీష్ పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

## అమరుల త్యాగాలు మరువలేనివి : ఎస్సై

నర్సింహులపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విధి నిర్వాహణలో పోలీసు ఆమరుల త్యాగాలు మరవలేనివని ఎస్సై సతీష్ అన్నారు.శనివారం పోలీసుల అమరుల దినోత్సవంను పురష్కరించుకుని మండల కేంద్రంలోని చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బారీ కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి అమరులకోసం నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ......ప్రజల రక్షణ కొరకే పోలీసుల ప్రాణాలు అర్పించారన్నారు.అమరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. కెవిపిఎస్ నాయకులు మందుల యాకుబ్, ఆటో యూనియన్ డ్రైవర్లు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమీటీ అధ్యక్షుల నియామకాలు

నెల్లికుదురు, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల,శ్రీరామగిరి కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల నియమకాలను చేపట్టి,నూతన కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులను బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డితో కలిసి ప్రకటించినట్లు మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ తెలిపారు.శనివారం మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామంలో యాదవరెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన యాదవరెడ్డి మాట్లాడుతూ...రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ జెండాను ఏగురవేయడం ఖాయమన్నారు. అభ్యర్ధి ఎవ్వరైన కాంగ్రేస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్ శ్రీరామగిరి గ్రామపార్టీ అధ్యక్షులుగా బెల్లి నర్సయ్య,రావిరాల గ్రామపార్టీ అధ్యక్షులుగా బండపల్లి కృష్ణలకు నియామక పత్రాలను బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షనితో కలిసి అందచేశారు. మాజీ మండల అధ్యక్షులు నాయిని శ్రీపాల్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి మట్ట వెంకట్‌రెడ్డి, సతీష్, శ్రీకాంత్,అవుల వెంకన్న, తోట యాకయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పార్ధివదేహానికి నివాళ్ళు

పెద్దవంగర, అక్టోబర్21, ప్రభాతవార్త

మండలంలోని అవుతాపురం గ్రామంలో బెల్లంకొండ అనిల్ శనివారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రేస్ సీనియర్‌నాయకులు తోటకూర శ్రీనివాస్ అనిల్ భౌథికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట నాయకులు రవి, గద్దల స్వామి, ప్రభాకర్, సోమయ్య, సోమాచారి, లక్ష్మినారాయణ, నర్సింహచారి, వెంకటేష్, శివకుమార్, రాజు, సంపత్, హరీష్, సందీప్, గోపాల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఊసరవెల్లి దయాకర్‌రావును తరిమికొడుదాం

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి

తొర్రూరు రూరల్, అక్టోబర్21, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్‌రావును తరిమికోట్టాలని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఫతేపురం, పొలెపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత తొమ్మిదేండ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించడం ఖాయం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో రాగానే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్ లాంటి భృహత్తర పథకాలు తీసుకరానున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికే తాను వచ్చానని తాను ఎమ్మెల్యేగా గెలిచాక వచ్చే వేతనాన్ని కూడా విద్య, ఆరోగ్యానికి ఖర్చుపెడుతానని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, మహిళ అధ్యక్షురాలు బూర్గల ప్రశాంతి, మేకల కుమార్, సర్పంచ్ గూడెల్లి సోమనర్సమ్మ, ముత్తినేని సోమేశ్వర్‌రావు, సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

పెద్దవంగర, అక్టోబర్21, ప్రభాతవార్త



మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ చేరగా శనివారం మంత్రి దయాకర్‌రావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిఎం కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీలో చేరిన వారిని కంటికిరెప్పలా కాపాడుకొని వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ఆనంద్, రవి, కొమురయ్య, వెంకటయ్య, యాకయ్య, వెంకటేషం, రహీమ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ, యాదగిరిరావు, శ్రీరామ్‌సంజయ్, శ్రీరామ్ సుధీర్, వెంకటరామయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నర్సింహులపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గుర్తు తెలియని వాహనం డీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దనాగారం స్టేజీ ఖమ్మం..వరంగల్ జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి...గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడని,తల చిద్రం కావడంతో వ్యక్తిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నట్లు తెలిపారు.

## అన్ని ధానాలలోకెల్లా అన్నదానం మిన్న

నర్సింహులపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త



అన్ని ధానాలలోకెల్లా అన్నధానం మిన్న అని ఎస్సై సతీష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ కాలనీ ఏర్పాటు చేసిన దుర్గామాత ఆలయ సన్నిధిలో నిర్వహించిన మహా అన్నధాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నవీన్, గిరి, విజయ్, అనీల్, నగేష్, అరవింద్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట గడ్డపై గులాబి జెండా ఎగురడం ఖాయం

ఇనుగుర్తి,అక్టోబర్ 21, ప్రభాతవార్త

ముఖ్య మంత్రి కేసిఅర్ రాష్టంలో అమలు చేస్తున్న సంక్షేమపథకాలతో రాష్ట్రంలో,మానుకోట నియోజకవర్గంలో గులాభిజెండాను ఎగురవేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని,మూడోసారి గెలిచి హాట్రిక్ సాధిస్తామని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిఅర్ఎస్ బూత్ కమిటీ సమావేశం గ్రామపార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య అద్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన స్ధానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సమక్షంలో ఇనుగుర్తి,లాలు తండాకు చెందిన బిజేపి యువతి,యువకులు 40మంది బిఅర్‌పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎమ్మెల్యే తన గెలుపుకై ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.అనంతరం ఇటీవల మృతిచెందిన గందు మల్లిఖాంబ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరమార్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిపి ఓలం చంద్రమోహాన్,పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,అడ్‌హాక కమిటీ చైర్మెన్ వద్దిరాజు కిషన్,మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి,నీలం దుర్గేష్‌లతోపాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,పార్టీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వైపు 'కారు' నేతల చూపు..?

**బుజ్జగింపుల పర్వంలో పెద్ద సార్లు**

**గూడూరు బిఆర్ఎస్‌లో అయోమయం**

**గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఎన్నికల వేళ గూడూరు బిఆర్ఎస్ పార్టీలో అయోమయ పరిస్థితి కొనసాగుతోంది. ఆ పార్టీకి చెందిన ప్రధాన నేతలు కొందరు అలకబూని పట్టి పార్టీని వీడే దిశగా పావులు కదుపుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో పొడ సూపిన విభేధాలే ఆ నాయకులు ప్రస్తుతం వ్యవహరిస్తున్న తీరుకు కారణంగా చెప్పుకుంటున్నారు. మండలానికి చెందిన పార్టీలోని కిందిస్థాయి నాయకులు ఒకవైపు గ్రామాలలో బూత్ లెవల్ మీటింగ్‌లు కొనసాగిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని ప్రచారం చేస్తుండగానే మరోవైపు ముఖ్య నాయకులు పార్టీని వీడి వెళ్లనున్నట్లు జరుగుతున్న ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరి కొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న కీలక తరుణంలో స్థానికంగా నెలకొన్న అయోమయ పరిస్థితి అధిష్ఠానానికి తలనొప్పిగా మారినట్లు చెప్పుకుంటున్నారు. ఈ నాయకులను ఎలాగైనా బుజ్జగించి వారి ప్రయత్నాన్ని విరమింపజేయడానికి పెద్ద సార్లు మంతనాలు ప్రారంభించినట్లు సమాచారం. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఓ రాష్ట్ర మంత్రి స్వయంగా ఈ అంశంపై దృష్టి సారించి సయోధ్య కుదిర్చేందుకు రంగంలోకి దిగినట్లు సమాచారం. హన్మకొండలోనే ఈ మంతనాలకు తెరలేపినట్లు తెలుస్తున్నది. కీలక పదవుల్లో ఉన్న నేతలు పలువురు ఎమ్మెల్యేతో ఎడముఖంగా ఉన్న నాయకులను కలిసి మాట్లాడినట్లు తెలుస్తున్నది. దీనిపై వారి నుండి సానుకూల స్పందన రాకపోవడంతో మంతనాలు వాయిదా వేసినట్లు తెలిసింది. మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీలో కీలక నాయకులుగా చెప్పుకునే వారిలో ఒకరైన పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి గత కొంత కాలంగా ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్న వ్యవహారం బహిరంగ రహస్యమే కాగా మొన్నటి వరకు ఎమ్మెల్యేతో సన్నిహితంగా ఉన్న జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్క లక్ష్మణ్‌రావులు కూడా ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను విభేధిస్తూ పార్టీని వీడేందుకు సిద్దమైనట్లు తెలుస్తున్నది. ఈ వ్యవహారం ఇటీవల మండలంలో నివురు గప్పిన నిప్పులా ఉండగా తాజాగా బహిరంగ ప్రచారమే జరుగుతోంది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్న మాజీ జెడ్పీటీసీ ధర్మారెడ్డి కూడా పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తున్నది. వీరితోపాటు వీరి అనుచరగణంగా ఉన్న కొందరు నాయకులు కూడా వీరి వెంటనే నడిచే అవకాశం ఉందని కూడా చెప్పుకుంటున్నారు. మొత్తానికి ఎన్నికల వేళ మండల బిఆర్ఎస్‌లో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాలు ప్రాధాన్యతను సంతరించుకోగా గులాబీ శ్రేణులను గందరగోళానికి గురి చేస్తున్నాయి. అలకల పర్వంలో ఉన్న నాయకులను బుజ్జగించడంలో పార్టీ అధినాయకత్వం ఏమేరకు సఫలీకృతులవుతారన్న చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడోసారి విజయఢంకా మోగిస్తాననే విశ్వాసంతో ముందుకు కదులుతున్న శంకర్‌నాయక్ మండలంలో ఎదురవుతున్న ఈ ప్రతికూల పరిస్థితులను ఏవిధంగా హ్యాండిల్ చేయనున్నారనే దానిపై కూడా పలువురు చర్చించుకుంటున్నారు.

# రైసుమిల్లర్ల దందాపై విచారణ జరపాలి

**తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు రవి**

**కొత్తగూడ అక్టోబర్ 21 ప్రభాతవార్త**

ఏజెన్సీ రైస్ మిల్లుల్లో దందా కొనసాగిస్తున్న అక్రమార్కుల పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా శనివారం కొత్తగూడలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతుల వద్ద నుండి రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మార్పిడి నిమిత్తం స్థానిక ఓ ట్రేడింగ్ కంపెనీకి ప్రభుత్వం 54 కస్టలెంట్స్ పపింఙీ చేస్తే ఏడాది కాలంలో తిరిగి ప్రభుత్వానికి చెల్లించింది 15 ఏసికేలు మాత్రమేనని, మిగిలిన 39 ఏసికే లకు గాను 42,120 బస్తాల ధాన్యం మిల్లర్ వద్ద నిల్వఉండాలని కాని వారి వద్ద అంత పెద్దమొత్తంలో భౌతికంగా కనిపించవని, ప్రభుత్వ లెక్కల్లో కాగితాల్లో మాత్రం నిల్వ ఉన్నట్లు మోసపూరిత రాతలు ఉంటాయని అన్నారు. పొగుళ్ళపల్లికి చెందిన మరో మిల్లర్‌కు 35 కస్టలెంట్స్ పంపిణీ చేస్తే ఇప్పటివరకు ప్రభుత్వానికి 7 ఏసికేలు మాత్రమే అందజేసారని మిగతా నిల్వ ఉండాల్సి న బస్తాలకు సంబంధించి కాకిలెక్కల్లో అంత మొత్తంలో ఉన్నట్లు చూప స్తారని ఆరోపించారు. ఇదే కోవలో సాదిరెడ్డిపల్లి, లదాయిగడ్డ ప్రాంతాలకు చెందిన కొన్ని రైసుమిల్లుల్లో కూడా దందా కొనసాగు తున్నదని ఆరోపించారు. అధికారుల కనుసన్న ల్లోనే రైసు మిల్లర్లు తమ దందాను యధేచ్చగా కొనసా గిస్తు న్నారని ఆరోపించారు. ఈ వ్య వ హారంపై ప్రభు త్వ ఉన్నతాధికారులు దృష్టి సారి ంచి సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆగబోయిన రవి డిమాండ్ చేసారు.

# గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు షేక్ సుపియన్ అన్నారు. శనివారం మండలంలోని మోహన్‌గూడ, మోహన్‌సింగ్ తండా, తేజాపూర్, ధనోర పలు గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశంలో లేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పేదల సంక్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మడావి భీమ్‌రావు, ఎంపీటీసీ, కోవ రాజేశ్వర్ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ అంజద్, హన్మంతరావు, తొడసం హరిదక్ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి గొడం నగేష్ అన్నారు. శనివారం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గొడం నగేష్‌ను పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో దిశ నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సంక్షేమ పథకాల గురించి ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో వెళ్లి వివరించాలన్నారు. మళ్లీ కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మారుతి దొంగ్రే, ఎంపీటీసీలు కోవ రాజేశ్వర్, మడావి భీంరావు, కో ఆప్షన్ సభ్యులు జిలానీబిగ్, హన్మంతు, మాజీ జడ్పీటీసీలు కనక తుకారాం, దేవ్‌పూజే మారుతి, బీఆర్ఎస్ నాయకులు సుపియన్, మహ్మద్ అంజద్, పరుశురాం, శ్రీను పాల్గొన్నారు.




## కోలాటం గ్రూపు మహిళలకు చీరెల పంపిణి

**కేసముద్రం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

విలేజ్ కేసముద్రం శివారు చైతన్యనగర్ కాలనీకి చెందిన కోలాటం గ్రూపు మహిళలకు స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరెలు పంపిణి చేసారు. ఈమేరకు శనివారం ఆ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో కోలాటం ఆడే బృందానికి చెందిన 25 మంది మహిళలకు ఈ చీరెలను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దామరకొండ ప్రవీణ్ చేతులమీదుగా అందజేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ వేడుకలో కోలాటాల ప్రదర్శన కీలకమైనదన్నారు. అనంతరం వీరిద్దరిని కోలాటం గ్రూపు మహిళలు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి

**గంగారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బగూడెం గ్రామ పంచాయతి పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈమేరకు ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాళ్లగుంపు నుండి 30 కుటుంబాలు, దుబ్బగూడెం నుండి 20 కుటుంబాలు, మామిడిగూడెం నుండి 35 కుటుంబాలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్స సూరయ్య పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ ఈసం కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో ఇర్ససూరయ్యతో పాటు ఈసం సమ్మయ్య, సొసైటి డైరెక్టర్ దుర్గం సమ్మయ్య, జజ్జరి శారదక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.

## వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఎండి.అయూబ్

**తూర్పున కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**



**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న ఎన్నికలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ 119 నియోజకవర్గాలకు నియోజకవర్గ కోఆర్డినేటర్లను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం శనివారం ప్రకటించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మైనార్టీ నాయకులు వరంగల్ తూర్పు కోర్డినేటర్‌గా మహమ్మద్ అయూబ్‌ను నియమించడం జరిగింది. రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ ఎన్నికలలో తనను కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు గాను జాతీయ కార్యవర్గం అలాగే రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం కోసం తాను అహర్నిశలు శ్రమిస్తామని కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యేను నిలదీస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు

### హాజరైన కలెక్టర్, ఎస్పీ

ప్రభాతవార్త ప్రతినిధి, భూపాలపల్లి,

పోలీసు అమరవీరులు త్యాగాలు చిరస్మరణీయం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో శనివారం ఎస్పీ కిరణ్ ఖరే ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించగా కలెక్టర్ భవేశ్‌మిగ్రా ముఖ్య అతిథిగా హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంవత్సరం అమరులైన 189 మంది పేర్లను రోల్ ఆఫ్ హానర్‌ను ఎస్పీ చదివి వినిపించారు. అనంతరం పోలీసు అమరుల త్యాగాలను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు గృహోపకరణాలను అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ



పోలీసులు జాతి సేవకు అంకితం కావాలని, సమా జం కోసం, దేశం కోసం , రేపటి తరాల భవి ష్యత్ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను స్మరించుకోవటం అందరి బాద్యత అన్నారు. దేశ భద్రతను చూసుకునే భాద్యత సైనికులదైతే, దేశంలోని అంతర్గత భద్రత భాద్యత పోలీసులదన్నారు. సమాజంలో ఎవరికి కష్టమచ్చినా, నష్టం వచ్చినా ముదు గుర్తుకు వచ్చేది పోలీస్ అని అన్నారు. ప్రజలకు పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం కలిగే విధంగా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం చేస్తున్న కృషి అమోఘమని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు మరవలేనివని, శాంతి భద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కరోనా సమయంలో పోలీసుల సేవలు ప్రశంస నీయమని అన్నారు. ప్రజల కోసం జీవించి మరణిచే పోలీసులకు గౌరవం చూపించటం మన అందరి భాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్,



భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో ముదిరాజ్‌లకు ప్రత్యేక గౌరవం

ప్రభాతవార్త ప్రతినిధి, భూపాలపల్లి,

బిఆర్ఎస్ పాలనలో సీఎం కేసిఆర్ ముదిరాజ్‌లకు ప్రత్యేక గౌరవం లభించిందని తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాననమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య అన్నారు. పట్టణంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల అభినందన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అద్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాననమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు పాలన చేసినప్పటికి కుల వృత్తుల విషయంలో ఏ ఒక్కరు ఆలోచించలేదన్నారు. సీఎం కేసిఆర్ తెలంగాణ



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గౌరవం దక్కిందన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండ ప్రకాష్‌కు రాజ్యసభ సభ్యుడిగా, తిరిగి మళ్లీ శాసనమండలి సభ్యుడిగా, మండలి డిప్యూటి చైర్మన్‌గా నియమించారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీలి విప్లవం మొదలైందని, చెరువులపై పూర్తి హక్కు ప్రభుత్వానికి వచ్చిందని అన్నారు. పూర్తి స్థాయి రాయితీతో చేప పిల్లలను అందించటం జరిగిందని, భూపాలపల్లి పట్టణంలో ముదిరాజ్ కులస్తుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు 30 గుంటల స్థలం, భవన నిర్మాణంకు కోటి నిధులను కేటాయించటం జరిగిందని వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు బిఆర్ఎస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంకు చెందిన



వందలాది మంది ముదిరాజ్ కులస్తులు హాజరయ్యారు.

# లంబాడీలు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడాలి

మొదటి పేజీ తరువాయి :

ఏవిధంగా ఉందో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధి మనకు కళ్ల ముందు కనిపిస్తుందని తెలిపారు. గిరిజనులందరికీ 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అన్ని ప్రవేశ పరీక్షలతో పాటుగా ఉద్యోగాలలో సైతం 10 శాతం రిజర్వేషన్ కల్పించి ఉద్యోగాలు ఇచ్చారని ఆమె అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఆదరించే ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సత్యవతి పిలుపునిచ్చారు. మన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని, తండాలలో గతంలో కరెంటు, సాగునీరు, తాగునీరు లేకుండా ఎన్నో ఇబ్బందులు పడ్డామని అలాంటిది కేసిఆర్ చేసిన అభివృద్ధిలో నేడు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. గతంలో ఉన్న పరిస్థితి తిరిగి పునరావృతం కాకుండా ఉండాలంటే కేసిఆర్‌కు అండగా అందరం ఉండాలని, మూడోసారి ఓటువేసి కేసిఆర్‌కు పట్టం కట్టాలని సత్యవతి రాథోడ్ కోరారు. 75 సంవత్సరాల కాంగ్రేస్ పాలనలో కేంద్రంలో 75 సంవత్సరాలు, రాష్ట్రంలో 50 సంవత్సరాలు పరిపాలించిందని



ఎలాంటి అభివృద్ధి చేయకుండా స్కాములకు పాల్పడిందని పేర్కొన్నారు. ములుగు నియోజక వర్గంలో సీతక్క రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిందని, ఏం అభివృద్ధి చేసిందని మంత్రి సత్యవతి రాథోడ్ ప్రశ్నించారు. ప్రచార ఆర్భాటమే తప్పా ప్రజలకు సీతక్క చేసిందేమి లేదని ఆమె వివరించారు. స్వర్గీయ చందూలాల్ తుది శ్వాస వరకు బిఆర్ఎస్ లోనే ఉన్నారని, ఆయన కుమారుడు ప్రహ్లాద్ మాత్రం తల్లి పాలు తాగి రొమ్మును తన్నిన చందంలా బిజెపిలో చేరాడని, తండ్రి ఆశయ సాధన కోసం ధరసింగ్ బిఆర్ఎస్‌లోనే ఉన్నారని ఆమె అన్నారు. నవంబరు 30 న జరిగే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని బడే నాగజ్యోతిని గెలిపించుకునే బాధ్యత మనందరిపైన ఉందని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు నియోజకవర్గ ఎన్నికల సమన్వయ సభ్యులు భూక్య దేవ్ సింగ్, నాయకులు అజ్మీర ధరం సింగ్, పోమా నాయక్, బానోతు పాపా నాయక్, వాంకుడోత్ రాందాసు, భూక్య అమర్ సింగ్, భూక్య మురళి, గండ్రకోట సుధీర్ యాదవ్, కుమార్ పాడియా, పోరిక రాహుల్ నాయక్, సదర్ లాల్, పోరిక కిశోర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 27న మానుకోటకు సిఎం కేసిఆర్

మొదటి పేజీ తరువాయి :



బానోత్ శంకర్‌నాయక్‌తో కలసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మున్సిపాలిటిగా ఉన్న మహబూబాబాద్‌ను సిఎం కేసిఆర్ ఆశీర్వాదంతో జిల్లాగా ఏర్పాటు చేసుకొని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు సిఎం కేసిఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికారం కోసం పుట్టాయని పేద ప్రజలకు అండదండగా బిఆర్ఎస్‌పార్టీ ఉందన్నారు. గత 60ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాయని, కేంద్రంతో సహా 19రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. సిఎం కేసిఆర్ కేవలం తొమ్మిదేళ్లలోనే గత పాలకులు చేయని అభివృద్ధిని చేసి చూపించిన మహానుబావుడన్నారు. 70వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని సభకు జిల్లా నలుమూలల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మూడవసారి గెలిచి హాట్రిక్ కోట్టడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, నాయిని రంజిత్, పొతురాజుపాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు జిల్లాకు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో రెండు కంపెనీల బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్( బీఎస్ఎఫ్ ) బలగాలు చేరుకున్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం స్వేఛ్ఛా యుత వాతావరణంలో ఓటుహక్కు వినియో గించుకు నేందుకు, కేంద్ర ఎన్నికల సంగం ఆదేశాల మేరకు జిల్లాలో



రెండు కంపెనీల బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్( బీఎస్ఎఫ్ ) బలగాలు చేరుకున్నాయని, నిత్యం స్థానికపోలీసు బృందాలతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉంటుందని, ప్రజలు ఎలాంటి ఒత్తిడిలు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎన్నికలలో పాల్గొనేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు.

## జోరుగా సాగుతున్న తనిఖీలు

కేసముద్రం రూరల్, అక్టోబర్21, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం మండలంలోని కోరుకోండపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీలు చేశారు. ప్రైవేట్ వాహనాలతో పాటు ప్రభుత్వ ఆర్టీసి బస్సులలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆర్అండ్‌బి ఏఈఈ శివకుమార్, ఎస్సై మధుబాబు, ఏఆర్ ఎస్సై పూర్ణచందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

